
4th ANNIVERSARY
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



మహాకుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 31 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 364/ పేజీలు : 8 / వెల : రూ.5/-



## పెట్టుబడులు సాధించే ప్రతి అవకాశాన్ని
# ఉపయోగించుకోవాలి

- 15 ప్రాజెక్టులకు సంబంధించి పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోనున్నారు
- ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 20 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు
- గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఇందులో చర్చించనున్నారు
- ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చలు జరిపి సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు వచ్చేలా చూడాలి
- మంత్రులు పెట్టుబడులను ఎప్పటికప్పుడు సమీక్షించి త్వరితగతిన ఫలితాలు చూపించాలి
- తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలి
- రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలి : ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

2లో

**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ఐపీబీ) 3వ సమావేశం ప్రారంభమైంది. ఇందులో 15 ప్రాజెక్టులకు సంబంధించి పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోనున్నారు. రూ.44,776 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపనున్నారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 20 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఇందులో చర్చించనున్నారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చలు జరిపి సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ఎప్పటికప్పుడు సమీక్షించి త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి తెలిపారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా



## టీటీడీ తరహాలో...
# యాదగిరిగుట్ట దేవస్థానం
### బోర్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం

టీటీడీ తరహాలో యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యదగిరి గుట్ట పవిత్రత కాపాడేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విధివిధానాల రూపకల్పన చేయాలని అన్నారు. ఈ మేరకు బుధవారం తన నివాసంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ధర్మకర్తల మండలి (యాదగిరిగుట్ట టెంపుల్ ట్రస్ట్ బోర్డు) ఏర్పాటుకు రూపొందించిన ముసాయిదాకు పలు సవరణలను సీఎం ప్రతిపాదించారు..

**హైదరాబాద్ :** తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) తరహాలోనే యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటుకు వేగంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులను సీఎం సూచించారు. యాదగిరిగుట్ట బోర్డు నియామకపు నిబంధనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. తిరుమలలో మాదిరే యాదగిరిగుట్ట ఆలయం సమీపంలో రాజకీయాలకు తావులేకుండా చూడాలని, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా జాగ్రత్తలు

..2వ పేజీలో

## విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయం..
# పునర్నిర్మిస్తాం..!!

### 2030లోపు 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని మోదీ లక్ష్యం

- విశాఖ ఉక్కు పరిశ్రమ సాధనకు సుమారు 30 మంది మరణించారు
- పరిశ్రమ ప్రారంభంలో ఉత్పత్తి బాగా ఉండేది
- 2013-14 వరకు ఉక్కు పరిశ్రమ పనితీరు బాగానే ఉంది
- 2014లో నవరత్న హోదా సాధించింది
- ఉక్కు ఉత్పత్తి పెంచాలని నిర్ణయించినప్పటి నుంచి నష్టాల్లోకి వెళ్లింది
- విశాఖ ఉక్కు పరిశ్రమ దుస్థితి గురించి ఏపీ ఎంపీలు వివరించారు
- కేంద్ర మంత్రి అయ్యాక స్టీల్‌ప్లాంట్‌పై ఎన్నో సమీక్షలు చేశా..
- 2021లో విశాఖ ఉక్కు పరిశ్రమలో పెట్టుబడుల ఉపసంహరణకు ప్రతిపాదించారు
- ప్రస్తుతం ఈ ప్లాంట్‌కు రూ.35వేల కోట్ల అప్పు ఉంది
- ప్రపంచ ఉక్కు ఉత్పత్తిలో ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్నాం
- కార్మికుల సమస్యలను 3 నెలల్లో కొలిక్కి తెస్తాం
- కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి

2లో



**విశాఖపట్నం:** విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్‌ను పునర్‌నిర్మిస్తామని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతినిధులు, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులతో వేర్వేరుగా కుమారస్వామి భేటీ అయ్యారు. అనంతరం మరో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎంపీలు భరత్, కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులతో కలిసి కుమారస్వామి మీడియాతో మాట్లాడారు.

# ఏపీలో వాట్సప్ గవర్నెన్స్..

### ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

- వాట్సప్ గవర్నెన్స్.. చంద్రబాబు 2.0 పనితీరుకు మరో మైలురాయి
- సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాదు
- ఇప్పటివరకూ ఎవరూ చేయని విధానానికి శ్రీకారం చుట్టాం
- 80 శాతం సేవలను సెకన్లలోనే అందిస్తాం
- రెండో విడతలో తితిదే దర్శనం టికెట్లను అందుబాటులోకి తీసుకొస్తాం
- ఈ నూతన విధానాన్ని మేం కూడా నేర్చుకునే దశలోనే ఉన్నాం
- ప్రభుత్వమే వినియోగదారుడికి ఫోన్ చేసి పరిష్కరించే విధానం తెస్తున్నాం
- భవిష్యత్తులో మరింత మెరుగ్గా 'మన మిత్ర' అమలు చేస్తాం
- వచ్చే 6 నెలల్లో గణనీయ మార్పులను ప్రజలే చూస్తారు
- మన మిత్ర వాట్సప్ సేవలు.. ప్రజలే బటన్ నొక్కే విధానం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహాలో ప్రజా సేవలూ వేగంగా అందిస్తాం
- 520కి పైగా సేవలు వాట్సప్ ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నాం
- ఈ సేవలన్నీ పూర్తిగా ఉచితం.. బుక్ చేసుకున్నప్పుడే చెల్లింపులు జరపాల్సి ఉంటుంది
- రియల్‌టైమ్‌లోనే అన్ని సేవలందించేలా చర్యలు తీసుకుంటున్నాం
- పరీక్షల హాల్ టికెట్లు కూడా విద్యార్థులు వాట్సప్ ద్వారా పొందవచ్చు
- ఇకపై జారీ చేసే సర్టిఫికెట్లకు క్యూఆర్ కోడ్ ఇస్తాం..
- సర్టిఫికెట్‌లో తప్పులు ఉన్నా.. తేలిగ్గా పరిష్కరించుకోవచ్చు

2లో

దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం

అధికారిక వాట్సప్ నంబర్ 95523 00009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది

ఆ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంది

పౌరసేవలు అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా

వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది

**అమరావతి:** దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సప్ నంబర్ 95523 00009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఆ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంది. పౌరసేవలు



అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడారు. "వాట్సప్ గవర్నెన్స్.. చంద్రబాబు 2.0 పనితీరుకు మరో మైలురాయి. సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాదు. ఇప్పటివరకూ ఎవరూ చేయని విధానానికి శ్రీకారం చుట్టాం. 80 శాతం సేవలను సెకన్లలోనే అందిస్తాం. రెండో విడతలో తితిదే దర్శనం టికెట్లను అందుబాటులోకి తీసుకొస్తాం. ఈ నూతన విధానాన్ని మేం కూడా నేర్చుకునే దశలోనే ఉన్నాం. ప్రభుత్వమే వినియోగదారుడికి ఫోన్ చేసి పరిష్కరించే విధానం తెస్తున్నాం.

**520కి పైగా సేవలు అందించేందుకు కృషి..** భవిష్యత్తులో మరింత మెరుగ్గా 'మన మిత్ర' అమలు చేస్తాం. వచ్చే 6 నెలల్లో గణనీయ మార్పులను ప్రజలే

## జగన్ బంధువుకు బైరైటీస్ గనుల కేటాయింపుపై
# ఏపీ ప్రభుత్వం సీరియస్

- జనవరి 29 నుంచి ఫిబ్రవరి 14 వరకు సెలవుపై వెళ్లిన
- ప్రస్తుత గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్
- ఏపీ ఎండీసీ ఎండీ బాధ్యతలను కూడా ముఖేష్ కుమార్ మీనాకు
- అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది
- వైఎస్సార్ జిల్లా వేములలో దాదాపు రూ.100 కోట్లకు పైగా
- విలువైన ముగ్గురాయి నిల్వలున్న లీజును కట్టబెట్టింది
- సెలవు రోజుల్లో, ఈనెల 15న కనుమ పండుగ నాడు లీజు
- కేటాయిస్తూ గనులశాఖ ఉత్తర్వులిచ్చింది
- ఈ ఫైలు ఆగమేఘాలపై కదలడం వెనుక వైఎస్సార్ జిల్లాకు
- చెందిన తెదేపా ముఖ్యనేత ఒకరి సహకారం ఉన్నట్లు సమాచారం
- 9.55 హెక్టార్లలో ముగ్గురాయి లీజుకు గనులశాఖ ఎర్రగుంట్ల
- సహాయ సంచాలకులు 2020 మార్చిలో ప్రతిపాదన పంపారు
- గనులశాఖ అప్పటి సంచాలకుడు వీజీ వెంకటరెడ్డి
- ఈ లీజు ఫైల్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపారు
- వైఎస్ వెంకటరెడ్డికి 9.55 హెక్టార్లలో 20 ఏళ్ల కాల వ్యవధితో లీజు
- మంజూరుచేస్తూ ఈనెల 15న డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు

..2వ పేజీలో

**అమరావతి:** వైకాపా అధినేత, మాజీ సీఎం జగన్ బంధువు వెంకటరెడ్డికి బైరైటీస్ గనుల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుత గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ జనవరి 29 నుంచి ఫిబ్రవరి 14 వరకు

సూర్య

శుక్రవారం 31 జనవరి, 2025

# ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్..

**(మొదటిపేజి తరువాయి)** చూస్తారు. మన మిత్ర వాట్సాప్ సేవలు.. ప్రజలే బటన్ నొక్కే విధానం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహాలో ప్రజా సేవలూ వేగంగా అందిస్తాం. 520కి పై గా సేవలు వాట్సాప్ ద్వారా అందించేం దుకు కృషి చేస్తున్నాం. ఈ సేవలన్నీ పూర్తిగా ఉచితం.. బుక్ చేసుకున్నప్పుడే చెల్లింపులు జరపాల్సి ఉంటుంది. రియల్ టైమ్‌లోనే అన్ని సేవలందించేలా చర్యలు తీసుకుంటున్నాం. పరీక్షల హాల్ టికెట్లు

కూడా విద్యార్థులు వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ఇకపై జారీ చేసే సర్టిఫికెట్లకు క్యూఆర్ కోడ్ ఇస్తాం. సర్టిఫికెట్‌లో తప్పులు ఉన్నా.. తేలిగ్గా పరిష్కరించుకోవచ్చు.

**ఇతర నంబర్లను నమ్మవద్దు..** 95523 00009 నంబర్ ద్వారానే సేవలు అధికారికంగా అందుతాయి. ఇతర నంబర్ల ద్వారా అందిస్తామని ఎవరైనా వస్తే వాటిని నమ్మవద్దు. మరికొన్ని సేవలు అందుబాటులోకి తేవాలంటే చట్ట సవరణలు అవసరం. మలిదశ సేవలకు అనుగుణంగా ప్రభుత్వం చట్టసవరణలు కూడా చేస్తుంది. ఒప్పందం చేసుకున్న 3నెలల్లోనే తొలిదశ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రస్తుతం తెలుగు, ఆంగ్ల భాషల్లో సేవలు అందిస్తున్నాం. రానున్న రోజుల్లో అన్ని భాషల్లోనూ ఉంటాయి. ఈ తరహా సేవలు ప్రపంచంలోనే తొలిసారి అని చెప్పగలం. ఎక్కువ మంది ఒకేసారి వాడకం వల్ల సర్వర్ సమస్యలు తలెత్తవచ్చు. లోడ్‌కి తగ్గట్టుగా సర్వర్ల పెంపు వంటి వాటిని 2 రోజుల్లో పరిష్కరిస్తాం"అని లోకేశ్ తెలిపారు. ఏపీతో పనిచేయడం గర్వంగా ఉందని మెటా ఉపాధ్యక్షురాలు సంధ్య అన్నారు. పీపుల్ ఫ్రెండ్లీగా వాట్సాప్ గవర్నెన్స్ రూపొందించామని చెప్పారు. ఈ సేవల కోసం చాలా కృషి చేశామన్నారు.

**వాట్సాప్‌తో అందించే సేవలివీ..** తొలి దశలో మొత్తం 161 రకాల పౌర సేవలను ప్రభుత్వం అందించనుంది. రెండో విడతలో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. తొలి విడతలో దేవాదాయ, ఇంధన, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల్లో ఈ సేవలు మొదలయ్యాయి. వాట్సాప్ సేవలతో ధ్రువపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని పౌరులకు చేరవేయాలంటే ఈ వాట్సాప్ ఖాతా ద్వారా సందేశాలు పంపిస్తుంది. ఒకేసారి కోట్ల మందికి ఈ సమాచారం చేరుతుంది. వరదలు, వర్షాలు, విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతులు, వైద్యారోగ్య, వ్యవసాయ, అత్యవసర, పర్యాటక, మౌలిక వసతుల అభివృద్ధి సమాచారం వంటివి అందిస్తారు.

ప్రజలు వినతులు, ఫిర్యాదులు ఇవ్వాలనుకుంటే.. ఈ వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ చేస్తే వెంటనే ఒక లింక్ వస్తుంది. అందులో పేరు, ఫోన్ నంబర్, చిరునామా తదితరాలు పొందుపరిచి, వారి వినతిని టైప్ చేయాలి. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తమ వినతి పరిష్కారం ఎంత వరకూ వచ్చింది? ఎవరి వద్ద ఉంది అనేది పౌరులు తెలుసుకోవచ్చు. ఎలాంటి సమస్యనైనా ఇక్కడ విన్నవించొచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్హతలు, ఆయా పథకాల ద్వారా కలిగే లబ్ధి తదితర అంశాలన్నింటి గురించి ఈ వాట్సాప్ నంబరుకు మెసేజ్ చేసి, తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సాప్‌లో పంపిస్తారు. మీకు కావాల్సిన ప్రదేశాన్ని ఎంపిక చేసుకుని.. టికెట్లు, వసతి సహా అన్నీ బుక్ చేసుకోవచ్చు.

**ఈ ధ్రువపత్రాలూ పొందవచ్చు..** ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్.. ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కి చేసిన దరఖాస్తుల స్టేటస్ తెలుసుకోవచ్చు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సాప్ ద్వారా చెల్లించవచ్చు. ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, సర్వీసు, రిఫండ్, ఫీడ్‌బ్యాక్ తదితర సేవలు దీని ద్వారా పొందవచ్చు.

### విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయం..

# పునర్‌నిర్మిస్తాం

**(మొదటిపేజి తరువాయి)** "విశాఖ ఉక్కు పరిశ్రమ సాధనకు సుమారు 30 మంది మరణించారు. పరిశ్రమ ప్రారంభంలో ఉత్పత్తి బాగా ఉండేది. 2013-14 వరకు ఉక్కు పరిశ్రమ పనితీరు బాగానే ఉంది. 2014లో నవరత్న హోదా సాధించింది. ఉక్కు ఉత్పత్తి పెంచాలని నిర్ణయించినప్పటి నుంచి నష్టాల్లోకి వెళ్లింది. విశాఖ ఉక్కు పరిశ్రమ దుస్థితి గురించి ఏపీ ఎంపీలు వివరించారు. కేంద్ర మంత్రి అయ్యాక స్టీల్‌ప్లాంట్‌పై ఎన్నో సమీక్షలు చేశా. 2021లో విశాఖ ఉక్కు పరిశ్రమలో పెట్టుబడుల ఉపసంహరణకు ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ ప్లాంట్‌కు రూ.35వేల కోట్ల అప్పు ఉంది. 2030లోపు 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని మోదీ లక్ష్యం నిర్దేశించారు. ప్రపంచ ఉక్కు ఉత్పత్తిలో ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్నాం. కార్మికుల సమస్యలను 3 నెలల్లో కొలిక్కి తెస్తాం" అని కేంద్ర మంత్రి వివరించారు.

## పెట్టుబడులు సాధించే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలి

**(మొదటిపేజి తరువాయి)** ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### జగన్ బంధువుకు బైరైటీస్ గనుల కేటాయింపుపై

# ఏపీ ప్రభుత్వం సీరియస్

**(మొదటిపేజి తరువాయి)** సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో గనుల శాఖ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం.. జీఏడీ కార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనాకు అప్పగించింది. ఏపీ ఎండీసీ ఎండీ బాధ్యతలను కూడా ముఖేష్ కుమార్ మీనాకు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్‌కు వరుసకు సోదరుడు, పులివెందులకు చెందిన వైఎస్ వెంకటరెడ్డికి.. సంక్రాంతి పండుగ సమ యంలో లీజు రూపంలో భారీ కానుక ఇచ్చింది రాష్ట్ర గనుల శాఖ. వైఎస్సార్ జిల్లా వేములలో దాదాపు రూ.100 కోట్లకు పైగా విలువైన ముగ్గురాయి (బెరైటీస్) నిల్వలున్న లీజును కట్టబెట్టింది. సెలవు రోజుల్లో, ఈనెల 15న కనుమ పండుగ నాడు లీజు కేటాయిస్తూ గనులశాఖ ఉత్తర్వులిచ్చింది. ఈ ఫైలు ఆగమేఘాలపై కదలడం వెనుక వైఎస్సార్ జిల్లాకు చెందిన తెదేపా ముఖ్యనేత ఒకరి సహకారం ఉన్నట్లు సమాచారం. వేములలో సర్వే నంబర్లు 1021/26, 43ల్లో 11.6 హెక్టార్లలో ముగ్గురాయి ఖనిజ లీజుకు వెంకటరెడ్డి 2016లో దరఖాస్తు చేసుకున్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ దస్త్రం వేగంగా కదిలింది. 9.55 హెక్టార్లలో ముగ్గురాయి లీజుకు గనులశాఖ ఎర్రగుంట్ల సహాయ సంచాలకులు 2020 మార్చిలో ప్రతిపాదన పంపారు. గనులశాఖ అప్పటి సంచాలకుడు వీజీ వెంకటరెడ్డి ఈ లీజు ఫైల్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపారు. తాజాగా వైఎస్ వెంకటరెడ్డికి 9.55 హెక్టార్లలో 20 ఏళ్ల కాల వ్యవధితో లీజు మంజూరుచేస్తూ ఈనెల 15న డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వు జారీచేశారు.

## టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం

### బోర్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం


**(మొదటిపేజి తరువాయి)** తీసుకోవాలని సీఎం సూచించారు. యాదగిరిగుట్ట ఆలయం ఆధ్యాత్మిక పవిత్రతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. తిరుమల మాదిరిగా ఆలయ నిర్వహణలో రాజకీయ ప్రభావం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆలయ ధార్మిక వాతావరణాన్ని పరిరక్షించేందుకు, ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధర్మకర్తల మండలి నియామకంతో పాటు ఆలయం తరపున చేపట్టాల్సిన పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలపై ముసాయిదాలో పేర్కొన్న నిబంధనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్పులు సూచించారు. ఈ మార్పులు భక్తులకు మతపరమైన సేవలను అందించడం, ఆలయ పాలన, నిర్వహణను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఓరి దేవుడా.. బండరాళ్ల కింద నలిగిన

# తల్లికూతుళ్ల బతుకులు!

**సిద్దిపేట జిల్లా గోవర్ధనగిరిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఉపాధి హామీ పనులు చేస్తుండగా కుప్పకూలిన బండరాళ్లు. బండరాళ్ల కింద పడి ఉపాధి కూలీలు తల్లీ కూతుళ్లు సమాధి అయ్యారు. మరో ఐదుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని స్థానికులు జేసీబీ సాయంతో రక్షించి ఆసుపత్రికి తరలించారు.**

సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బతకడానికి కూలిపనులకు పోతే.. బతుకే లేకుండా పోయింది. బండరాళ్లు మీద పడి తల్లీకూతురు ప్రాణాలు కోల్పోయారు. సిద్దిపేట



జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో విషాదం జరిగింది. ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు మీద పడి ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను హుటాహుటీన సమీప ఆసుపత్రికి తరలించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా బండరాళ్లు మీద పడడంతో కందారపు సరోజన.. ఆమె కుమార్తె మమత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాలను జేసీబీ సాయంతో వెలికి తీశారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లీకూతుళ్ల మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# రసాభాసగా మారిన జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం..

### సభ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెండ్

**జీహెచ్‌ఎంసీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం నుంచి రసాభాసగా మారాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య సభలో వాగ్వాదం జరిగింది. సభ ప్రారంభంకాగానే బడ్జెట్‌పై మాట్లాడాలని కోరారు మేయర్ విజయలక్ష్మి. అయితే ప్రశ్నోత్తరాల కోసం పట్టుబట్టిన బీఆర్ఎస్ సభ్యులు.. మేయర్‌కి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. పోడియం దగ్గరకు దూసుకెళ్లి.. మేయర్‌పైకి పేపర్లు చించివేశారు.**

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశాలు రసాభాసగా మారాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య సభలో వాగ్వాదం చోటు చేసుకుంది. సభ ప్రారంభం కాగానే బడ్జెట్‌పై మాట్లాడాలని మేయర్ విజయలక్ష్మి కోరారు. అయితే ప్రశ్నోత్తరాల కోసం పట్టుబట్టిన బీఆర్ఎస్ సభ్యులు మేయర్‌కి వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. పోడియం దగ్గరకు దూసుకెళ్లి.. పేపర్లు చించి మేయర్‌పైకి విసిరారు. వారిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్రయత్నించడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. ఆ గందరగోళం మధ్యే జీహెచ్‌ఎంసీ వార్షిక బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రకటించారు. బడ్జెట్ ఆమోదం తర్వాత ప్రశ్నోత్తరాలను మేయర్ ప్రారంభించారు. ప్రశ్నోత్తరాల్లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. మేయర్ పోడియంను చుట్టుముట్టి బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. బీఆర్ఎస్



సభ్యుల తీరుపై మేయర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతకీ బీఆర్ఎస్ సభ్యులు అడ్డుపడటంతో జీహెచ్‌ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారు. సభ నుంచి బయటకు పంపడంతో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ ముందు బీఆర్ఎస్ ధర్నాకు దిగింది. ప్రజల పక్షాన మాట్లాడితే సభ నుంచి బయటకు పంపుతారా.. అంటూ బీఆర్ఎస్ సభ్యులు నిలదీశారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన నడుస్తోందన్నారు ఎమ్మెల్యే వివేకానందగౌడ్. చర్చ జరగకుండా బడ్జెట్ ఆమోదించడం ప్రజాస్వామిక విధానం కాదన్నారు. సభను అడ్డుకోవాలనే లక్ష్యంతోనే బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశానికి వచ్చారని అధికారపక్షం విమర్శిస్తోంది. సభలో అలా వ్యవహరించడం సరికాదని మండిపడుతున్నా కాంగ్రెస్ కార్పొరేటర్లు. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యులు కావాలనే సభలో గందరగోళం సృష్టించారని అంటున్నారు ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి. బడ్జెట్‌పై చర్చ జరగకుండా.. ఆ రెండు పార్టీలు కావాలనే గొడవ చేశాయని ఆయన అన్నారు.

### ఊరి శివారు ప్రాంతంలో కనిపించిన

# వింత జీవులు..!!

### అటవీ సిబ్బంది ఆరా తీయగా..!

**గతంలో అడవి పందుల కోసం ఉచ్చులు బిగిస్తే చిరుత పులి ఉచ్చులో చిక్కుకుని చనిపోయింది. కొంత కాలం తరువాత తెల్లవారుజామున అటువైపు ఆర్టీసీ బస్సు వెళుతుండగా పులి రోడ్డు క్రాస్ చేసి వెళ్ళిందని కండక్టర్ చెప్పడంతో పెద్ద ప్రచారం జరిగింది. ఇలా ఆ ప్రాంతంలో పులి ప్రచారం నడుస్తూనే ఉంది. ఈ క్రమంలో పసి కూనలు కనిపించడంతో కలకలం రేగింది.**

పశ్చిమ గోదావరి జిల్లాలో వింత జీవులు కలకలం సృష్టించాయి. ఆగిరిపల్లి మండలంలో పులి పిల్లలు కనిపించాయి అంటూ దుమారం రేగింది. పులి పిల్లలు కనిపించాయి. పులి వస్తుంది అని



ప్రచారం జరగడంతో సగ్గూరు, కృష్ణవరం ప్రాంతాలలోని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో వెంటనే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వడంతో అటవీ శాఖ సిబ్బంది రంగంలోకి దిగింది. కొందరు స్థానికులు పొలం పనులకు వెళ్ళినప్పుడు అటవీ ప్రాంతంలో పులి పిల్లలను గుర్తించారు. వాటిని పట్టుకుని పరిశీలించి పులి పిల్లలను పెట్టిందని, పులి వస్తుందని ప్రచారం చేశారు స్థానికులు. సెల్ ఫోన్ లో పులి పిల్లలు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టారు. పులి పిల్లలు వీడియోలు చూసిన స్థానికులు పులి పిల్లలకోసం వస్తుందని భయభ్రాంతులు వ్యక్తం చేశారు. వెంటనే స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఇదే ప్రాంతంలో గతంలో అడవి పందుల కోసం ఉచ్చులు బిగిస్తే చిరుత పులి ఉచ్చులో చిక్కుకుని చనిపోయింది. కొంత కాలం తరువాత తెల్లవారుజామున అటువైపు ఆర్టీసీ బస్సు వెళుతుండగా పులి రోడ్డు క్రాస్ చేసి వెళ్ళిందని కండక్టర్ చెప్పడంతో పెద్ద ప్రచారం జరిగింది. ఇలా ఆ ప్రాంతంలో పులి ప్రచారం నడుస్తూనే ఉంది. తాజాగా పులి పిల్లల సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు అడవిలోని ఆ ప్రాంతానికి చేరుకున్నారు. వాటిని పరిశీలించి పులి పిల్లలు కాదు అడవి పిల్లి (జంగిల్ కేట్) పిల్లలు అని నిర్ధారించారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అడవి పిల్లి పిల్లలుగా వాటిని గుర్తించామని వాటిని ఎక్కడికి కదపకూడదని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హరి గోపాల్ అంటున్నారు. తల్లి వస్తుందని, తల్లి వచ్చిన సమయానికి పిల్లలు అక్కడ లేకపోతే మరలా వాటిని ముట్టుకోదని అంటున్నారు. పిల్లి స్వభావం ప్రకారం తన పిల్లలను ఒక చోటు నుండి మరొక చోటికి మారుస్తుందని అంటున్నారు. పిల్లి మార్చిన స్థలంలో కాక మరొక చోట పిల్లలు ఉంటే తనవి కాదని వదిలేస్తుందని అంటున్నారు హరి గోపాల్. ఇప్పుడు గుర్తించిన అడవి పిల్లి పిల్లలను యథాస్థానంలో ఉంచేస్తామని అటవీ సిబ్బంది తెలిపింది. అప్పుడప్పుడూ ఇలా అడవి పిల్లి పిల్లలు కనిపిస్తాయని అంటున్నారు ఫారెస్ట్ అధికారి హరి గోపాల్.

### కవల ఆవు దూడలకు మొదటి పుట్టిన రోజు వేడుక..

# ఊరంతా సందడి..


**కవల ఆవుదూడల పుట్టినరోజు వేడుక సందర్భంగా గ్రామస్తులందరికీ ఆహ్వానం పంపి, భోజనాలు ఏర్పాటు చేశారు. గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేసి రామలక్ష్మణులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పశువులను కుటుంబ సభ్యులుగా ప్రేమిస్తున్న వెంకటేష్ కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందించారు... కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. కవల ఆవు దూడల పుట్టినరోజు సందర్భంగా..**



కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో కవల ఆవు దూడలకు మొదటి పుట్టిన రోజు వేడుక అట్టహాసంగా నిర్వహించారు. బంధువులను పిలిచి కేక్ కట్ చేసి విందు భోజనాలు ఏర్పాటు చేసి పండగ చేసుకున్నా రు కవల ఆవు దూడలను పెంచు కుంటున్న కుటుంబ సభ్యులు. ప్రత్తిపాడు మండలం చిన్న శంకర్ల పూడి గ్రామంలో కవల ఆవు దూడలు రామలక్ష్మణుల జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. 10 కేజీల కేక్ కట్ చేసి, వందల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. రామలక్ష్మణులు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు జీవించాలని గ్రామస్తులంతా రామలక్ష్మణులని దీవించారు. చిన్న శంకర్ల పూడి గ్రామానికి చెందిన మిరియాల వెంకటేష్ అనే రైతు కి చెందిన ఆవు ఏడాది కిందట ఒకే ఈతలో రెండు గిత్తలకు జన్మనిచ్చింది%$%ఎంతో అపురూపంగా ఉన్న ఆ కవల గిత్తలను చూడ్డానికి చుట్టుపక్కల ప్రాంతాల వారు రావడంతో, ఆ రైతు ఆనందానికి అవధులు లేవు. కవల గిత్తలకు రామలక్ష్మణులు అని నామకరణం చేసి వాటిని సొంత బిడ్డల్లా పెంచుకుంటున్నారు. అవి జన్మించి నేటికీ ఏడాది కావడంతో గ్రామస్తులు అందరి సమక్షంలో వాటి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించాలని వెంకటేష్ కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. కవల ఆవుదూడల పుట్టినరోజు వేడుక సందర్భంగా గ్రామస్తులందరికీ ఆహ్వానం పంపి, భోజనాలు ఏర్పాటు చేశారు. గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేసి రామలక్ష్మణులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పశువులను కుటుంబ సభ్యులుగా ప్రేమిస్తున్న వెంకటేష్ కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందించారు  కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. కవల ఆవు దూడల పుట్టినరోజు సందర్భంగా విందు భోజనాలు చేసి వెళ్లారు గ్రామస్తులు బంధువులు.

## మహాకుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం

### సెక్టార్ 22లో చెలరేగిన మంటలు



ప్రయాగ్‌రాజ్ నుంచి బ్రేకింగ్ న్యూస్. మహాకుంభమేళా ప్రాంతంలోని సెక్టార్-22లో మంటలు చెలరేగాయి. అనేక టెంట్‌లు దగ్ధమవుతున్నాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేశారు ఫైర్ ఫైటర్స్. మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. సీనియర్ అధికారులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణమేమిటి? అన్నది ఇంకా క్లియర్‌గా తెలియలేదు. జనవరి 19వ తేదీ కూడా గ్యాస్ సిలిండర్స్ పేలి కుంభమేళాలో అగ్ని ప్రమాదం జరిగింది. మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తెల్లవారుజామున తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఇందులో 30 మంది మరణించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. పలువురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. కుంభమేళాలో తొక్కిసలాటపై ప్రస్తుతం విచారణ జరుగుతుండగా.. యూపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్య ఘాట్‌ల దగ్గర రద్దీ తగ్గించేందుకు ఐదు కీలక మార్పులు చేశారు సీఎం యోగి. కుంభమేళా జరుగుతున్న ప్రాంతాన్ని ఫిబ్రవరి 4 వరకు 'నో వెహికల్' జోన్‌గా ప్రకటించారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు రోడ్లను వన్ వేగా మార్చారు. వీవీఐపీ పాస్‌లను రద్దు చేశారు. స్పెషల్ పాస్‌లు ఉన్నప్పటికీ అనుమతించడంలేదు.. ప్రయాగ్‌రాజ్ చుట్టుపక్కల జిల్లాల నుంచి వస్తున్న వాహనాలను సరిహద్దుల్లోనే నిలిపివేశారు. రోడ్డుపై విక్రయించుకునే చిరు వ్యాపారులను ఖాళీ ప్రదేశాల్లోకి తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలని సీఎం యోగి ఆదేశించారు. కుంభమేళాకు వచ్చే వారిని అడ్డుకోవద్దని కోరారు. పోలీసులు పెట్రోలింగ్‌ను పెంచాలని, కుంభమేళా నుంచి భక్తులు తిరిగి వెళ్లే మార్గాలలో అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. కుంభమేళాకు వచ్చిన భక్తులు వారణాసి, అయోధ్య, చిత్రకూట్, మీర్జాపూర్‌లను కూడా సందర్శిస్తుండటంతో ఆయా ప్రాంతాల్లోనూ నిఘా పెంచాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీ 420 హామీలపై

# బీఆర్ఎస్ ఆగ్రహం

**గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత**

**కేసీఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం ఎంపీ కోటి రెడ్డి**

**మిర్యాలగూడ టౌన్ జనవరి 30 సూర్య న్యూస్** మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలోబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



మేరకు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహానికి వినపత్రాలు అందజేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు.అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టింది.తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. తులం బంగారం,నాలుగు వేల పెన్షన్,రైతు భరోసా రూ.15 వేలు ఇలా అనేక హామీలను విస్మరించిందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకులపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజల తరఫున పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు.ఎన్ని కేసులు పెట్టినా పేదల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలుస్తోందని అన్నారు.కేసీఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం కొనసాగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటుగా గడపగడకూ సంక్షేమ పథకాల ఫలాలను అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుగు చెందారని ఎంసీ కోటి రెడ్డి విమర్శించారు.ఝూటా హామీలతో ప్రజలనుతప్పుదోవ పట్టించి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.అంతకుముందు బీఆర్ఎస్ శ్రేణులు రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి సాగర్ రోడ్డులోని గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశాయి. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యెడవెల్లి శ్రీనివాస రెడ్డి, జొన్నలగడ్డ రంగా రెడ్డి, మోసిన్ అలీ, ఎండి యూసుఫ్, మాజీ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, అంగోతు హాతీరాం నాయక్, పాలుట్ల బాబయ్య, చౌగాని బిక్షం గౌడ్, పిసికే ప్రసాద్, రఘుమా రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, శ్రీరామ్ రెడ్డి, బల్లెం అయోధ్య, మగ్దూం పాషా, రాములు గౌడ్, పేరాల కృపాకర్ రావు, బారెడ్డి అశోక్ రెడ్డి, రమావత్ బీమ్లా నాయక్, షోయబ్, గంగుల భిక్షం,కొండారపు బ్రదర్స్, ఈశ్వర్ చారి, గంధం సైదులు, అయిల వెంకన్న, గుడిసె దుర్గా ప్రసాద్, మాజీద్, సాధినేని శ్రీనివాస రావు, అంజన్ రాజు, మన్నెం శ్రీనివాస రెడ్డి, పందిరి వేణు, కోల రామస్వామి, దోనేటి సైదులు,పునటి లక్ష్మీ నారాయణ,జీడీఆర్ జానీ,మజ్జిగపు సుధాకర్ రెడ్డి, మలావత్ రవీందర్ నాయక్, తీరాందాసు విష్ణు,జక్క నాగేశ్వర రావు, నరేష్, పేరుమాళ్ళ ధనమ్మ, ఎలగుబెల్లి నాగరాజు, మస్తాన్, దైద వెంకటేష్, దుర్గయ్య, బంటు నాగయ్య, నల్లగ0తుల నాగభూషణం,రమావత్ వినోద్,ఏడుకొండలు, అజ్మీరా లింగ,చిన్నం రమేష్ బాబు, మీసాల జగదీష్,పల్లా బిక్షం, బీ ఆర్ ఎస్ కెవి పట్టేం శ్రీనివాస రావు, నేరెళ్ళ శివ, తెలుకుంట్ల శేఖర్,నరేష్, ఫణి కుమార్, నాగార్జున,శంకర్ నాయక్, సైదా నాయక్, వెంకటేశ్వర్లు, సాయన్న,లాలూ అహ్మద్, మాచర్ల అంజయ్య,వీరయ్య, చిట్టిపోలు వెంకటేశ్వర్లు,రవి, రాము, రామ్ రెడ్డి, కంపసాటి మధుసూదన్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులుగా...

# పూర్తి బాధ్యతలు స్వీకరించిన యం.యచ్ ఇనాయతుల్లా

**హిందూపురం జనవరి 30 సూర్య న్యూస్** జిల్లా కాంగ్రెస్ పార్టీ డి సి సి అధ్యక్షులు గా పూర్తి పదవి భాద్యతలు స్వీకరించడమైనది. ఈ సందర్బంగా ఇనాయతుల్లా మాట్లాడుతూ



బడుగు, బలహీన,మైనార్టీ,వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావించిందని అటు వంటి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిసిసి అధ్యక్షులు యం యచ్.ఇనాయతుల్లా పేర్కోన్నారు.గురువారం హిందూపురం కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో అసెంబ్లీ కో ఆర్డినేటర్ యం.ఇ. కిఫాయతుల్లా అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా సత్యం , మాజీ డిసిసి సుధాకర్ హాజరయ్యారు. ముందుగా మాజీ డిసిసి అధ్యక్షులు సుధాకర్ చేతు ల మీదుగా ఇనాయతుల్లా శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పూర్తి భా ద్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ నియోజక వర్గాలలోని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మండల కన్వీనర్లు తది తర కమిటీలను ఎంపిక చేసి అర్హ త పత్రాలను డిసిసి అధ్యక్షులు చేతులా మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సీని యర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తది తరులు పాల్గోన్నారు.

## పరమపిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# పేదలకు దుస్తుల పంపిణీ

**బుక్కరాయసముద్రం జనవరి 30 సూర్య న్యూస్** మండలం పరిధిలోని సంజీవపురం లో పరమపిత వెంకటరమణ గురువు చారిటబుల్ ట్రస్ట్ 13 వ ఆరాధన మహోత్సవం



సందర్భంగా పేదలకు దుస్తుల పంపిణీ చేశారు . గురువారం పరమ సమ స్థానమ్ పీఠాధిపతి యోగిముక్తేశ్వరి మాతాజీ మరియు పరమ పీఠాధిపతి మోక్షిముక్తేశ్వరి మాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ దాసరి సునీత , ఎమ్మార్వో పుణ్యవతి, ఎంపీడీవో సల్మాన్ రాజ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పరమ సంస్థానంలో పీఠాధిపతి యోగిముక్తేశ్వరి మాతాజీ ఆధ్వర్యంలో 109 యజ్ఞలు , 109 కలశములతో కలశ పూజలు చేయడం అలాగే ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సంతోషంగా ఉందని ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన దైవభక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుల్లె నారాయణస్వామి, బుల్లె రాజు, ఎమ్మార్వో పుణ్యవతి, ఎంపీడీవో సల్మాన్ రాజ్, ఆర్ఐ గాయత్రి ,ట్రిస్టు వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కోశాధికారి రామాంజనేయా చారి ,ట్రెజరర్ నాగ భూషణం, ఉపకార్యదర్శి మల్లికార్జున మరియు శిష్య బృందము భక్తాదులు ప్రజలు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్...సూపర్ మాయ...!

**సూపర్ 6 హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం...వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు వై.నైరుతి రెడ్డి**

**గుంతకల్లు జనవరి 30 సూర్య న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామిరెడ్డి కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు వై.నైరుతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న ఎన్నికలలో ఇచ్చిన సూపర్ 6 హామిలను అమలు చేయడంలో విఫలం చెందిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అనే మాయాజాలంతో ప్రజలను నమ్మించి, మోసం చేశారని అన్నారు.ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయటం చంద్రబాబు నాయుడు నైజాం అని మూడు, నాలుగు సార్లు ముఖ్యమంత్రి అని చెప్పుకోవడం కాదు ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా మోసం చేయటంలో మోసాలు ముఖ్యమంత్రి గా ప్రజలు భావిస్తున్నారన్నారు.ఏలాంటి అనుభవం లేని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి ముఖ్యమంత్రి అయితేనే ఎన్నికలలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన నాయకుడిని చూసి నేర్చుకోవాలని తెలిపారు. ప్రజలకు నారా లోకేష్ రేడ్ బుక్ రాజ్యాంగాన్ని అములు చేయటంలో ఉన్న ఉత్సాహం సూపర్ 6 అమలు చేయటంలో చూపాలని అన్నారు. ఎన్నికల ముందు ప్రచారంలో ఉగిపోయిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజలపైన దాడులు,అమ్మాయిల పైన హత్య చారలు జరుగుతున్న,నారాయణ కళాశాలలో విద్యార్థులు ఆత్మహత్యలు



చేసుకున్న నోరు మోదపటం లేదు అని అన్నారు. అదేవిధంగా గుంతకల్లు మాజి మున్సిపల్ చైర్మన్ రామంజినేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో లా అండ్ ఆడర్ గడి తప్పిందని పోలీసులు ఏకపక్ష దోరణితో వ్యవహరిస్తున్నా వైఖరి మంచిది కాదని ప్రజాస్వామ్యం ఎక్కడికి పోతుంది అని ప్రశ్నించారు. అదే ఈవిధంగా గుంతకల్లు ఎం.ఎల్.ఏ గుమ్మనూరు జయరామ్ మీడియా మిత్రుల పైన బెదిరింపులు చేయటం మంచిది కాదని, పత్రిక స్వేచ్చను హరించటాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్వీఆర్ మోహన్ ,కౌన్సిలర్ లింగన్న ,చాంద్,ఎల్లప్ప,ప్లెయిన్ మాబు,జయరామ్ రెడ్డి , వైఎస్ఆర్.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి ఎం.డి.ఆర్ ఖలీల్,వంశి యాదవ్,గుంతకల్లు నియోజకవర్గం విభాగాల అధ్యక్షులు అబ్దుల్ భాసిద్,కోనకోండ్ల అంజి,తిక్కస్వామి,రంగనాయకులు, బాబు రావ్, పవన్,సూర్య ప్రకాష్ రెడ్డి,షాబుద్దిన్, వార్డ్ ఇంచార్జులు శేఖర్,సంపత్,బాల,వసంతా,కరిమ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన గీతాల



**నందలూరు జనవరి 30 సూర్య న్యూస్ :** ఏపీ మాజీ మంత్రి వర్యులు శ్రీ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని , ఆకే పార్టీ అమర్నాథ్ రెడ్డి ఎమ్మెల్యే గారిని నందలూరు నందు తిమ్మరాజు పల్లి గీతాల నరసింహారెడ్డి కుమ్మరపల్లి గుండు మల్లికార్జునరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపినారు. వారు యోగక్షేమాలుఅడిగి తెలుసుకున్నారు .జరిగిన కాలాన్ని గుర్తుచేసుకొని పలు విషయాలు మాట్లాడి జరగబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని వారికి మంత్రి హామీ ఇచ్చి వెళ్ళినారు .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లుకు మాతృవియోగం

**ప్రొద్దుటూరు జనవరి 30 సూర్య న్యూస్** స్థానిక మాజీ శాసన సభ్యులు , వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి రాచమల్లు మునిరత్నమ్మ (85) గురువారం



మృతి చెందారు. హైదరాబాద్ నగరంలో మరణించిన ఆమె మృతదేహాన్ని హైదరాబాద్ నుండి గురువారం సాయంత్రం ప్రొద్దుటూరు లోని మాజీ ఎమ్మెల్యే నివాసానికి చేర్చారు. దీంతో ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకొని ఆమెకు నివాళి అర్పించారు. కాగా శనివారం ఆమె అంత్యక్రియలు జరుగుతాయని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## సంఘర్షణలన్నీ అహింసతోనే

# పరిష్కరించుకోవాలి

**మహాత్ముని బాటలోనే అందరం పయనించాలి.**

**మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు**

**ఘనంగా జాతిపిత మహాత్ముని వర్ధంతి**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్:** సంఘర్షణలన్నీ అహింసతోనే పరిష్కరించుకోవాలని బోధించిన మహాత్ముని బాటలోనే అందరం పయనించాలని మైలవరం




శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొ న్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మం డలం గొల్లపూడిలోని శాసన సభ్యుని వారి కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్ర సాదు మహాత్మాగాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మునికి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీజీ జీవితం యావత్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి సమస్య శాంతి, అహింసతోపరిష్కరించబడాలనే మహాత్ముని ఆకాంక్ష ఎందరికో మార్గదర్శకమన్నారు. మనదేశ స్వాతంత్ర్య సముపార్జనలో మహాత్ముని కృషి అనిర్వచనీయమన్నారు. నిజాయితీతో కూడిన ఆయన పోరాట పటిమ ఎందరిలోనో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందన్నారు. మహాత్ముని అడుగు జాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తెల్లం.బాలరాజును పరామర్శించిన

# ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు

**పోలవరం జనవరి 30 సూర్య న్యూస్ :** బుట్టాయిగూడెం మండలం దుద్దుకూరు గ్రామం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తల్లి ఇటీవల మరణించినారు. నేడు వారి స్వగ్రామం కి వెళ్లి నివాళు లర్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ & తెలుగుదేశం పార్టీ



నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసరావు వారి వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ & మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ, జిల్లా రైతు కార్యదర్శి గద్దె అబ్బులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి టీడీపీ నేతల నివాళి

**మదనపల్లె జనవరి 30 సూర్య న్యూస్** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మదనపల్లి బెంగళూరు బస్టాండ్ లోని టిడిపి కార్యాలయంలో గురువారం టీడీపీ నేతలు ఘన



నివాళి అర్పించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయకులు బాగా వైన్స్ శివ, పూలహరి, షంషీర్, రమణ, తదితరులు మాట్లాడుతూ.. భారత దేశానికి స్వాతంత్రం ప్రసాదించడానికి మహాత్మా గాంధీ చేసిన క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, ఉద్యమాల ద్వారా స్వేచ్ఛ భారతావని ని సాధించుకోవడం జరిగిందన్నారు. అలాంటి మహనీయుని వర్ధంతి సందర్భంగా ఈరోజు ఘన నివాళి అర్పించడం జరుగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అద్భుత దివ్య బాల యేసు మహోత్సవములు

**గన్నవరం జనవరి 30 సూర్య న్యూస్ :** బాపులపాడు మండలం జ్యోతి నగర్లో 2025 జనవరి 31 ఫిబ్రవరి 1 , 2 తారీకులలో శుక్రు శని ఆదివారములలో విజయవాడ పీఠం హనుమాన్ జంక్షన్ జ్యోతి నగర్ విచారణ నందు అద్భుత దివ్య బాల యేసు మహోత్సవములు నిర్వహించడం జరుగుతుందని రెవరెండ్ ఫాదర్ చేబ్రోలు జోసఫ్ తంబి విచారణ గురువు, జేఎంజె సిస్టర్స్, ఉపాధ్యాయ ఉపదేశకులు, ప్యారిస్ కౌన్సిల్, విన్సెంట్ డి.పాల్ సొసైటీ, మరియదళం, సంఘ పెద్దలు, బాల యేసు యూత్ మరియు విశ్వాసులు, జ్యోతి నగర్ విచారణ వారు తెలియజేశారు.ఈ దివ్య బాల యేసు మహోత్సవములు నందు వివిధ కార్యక్రమంలో భాగంగా 31 జనవరి 2025 శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి బాల యేసు స్వరూపముతో పెరికిడు, ఇందిరానగర్ గట్టు వరకు ఊరేగింపు నిర్వహించి అనంతరం పరిశుద్ధ జపమాల, దివ్య బలి పూజ రెవరెండ్ ఫాదర్ మోన్సిన్యోర్ మెసపాం గాబ్రియేలు పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం బాల యేసు యూత్ గాయక బృందం, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తారు.1 ఫిబ్రవరి 2025 శనివారం





మధ్యాహ్నం మూడు గంటల నుండి బాల యేసు స్వరూపముతో ఇందిరానగర్, అప్పన వీడు గ్రామాలలో ఊరేగింపు నిర్వహించి జపమాల, సమిష్ఠ దివ్య పూజ కార్యక్రమం, మహాఘన తెలగ తోటి జోసెఫ్ రాజారావు నేత్రాసనం పీఠాధిపతులు మరియు పలువురు గురువులచే సమర్పణ కార్యక్రమం నిర్వహిస్తారు.అనంతరం పీఠాధిపతులకు సన్మాన చేసి, సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా, కళా రత్న సివిస్టరు వారు మిమిక్రీ ప్రోగ్రాం నిర్వహిస్తారు. 2 ఫిబ్రవరి 2025 ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి పెరికిడు సహాయమాత మందిరం నుండి హనుమాన్ జంక్షన్ పురవీధులలో అద్భుత దివ్య బాల యేసు స్వరూపముతో గొప్ప ఊరేగింపు, అనంతరం రెవరెండ్ ఫాదర్ వల్లే విజయ జోజి బాబు, రెవరెండ్ ఫాదర్ పసల తోమస్ మరియు పలువురు గురువులచే సమిష్ఠ దివ్య బలి పూజ, మరియు జ్యోతి నగర్ విచారణ గాయక బృందంతో పాటల కార్యక్రమం నిర్వహణ, అనంతరం పెరికిడు లారీ వర్కర్స్ వారిచే బాణాసంచా కాలుస్తారు.. అదేరోజు ప్రేమ విందు ఏర్పాట్లు ఉన్నాయని, అనంతరం “బీద లాజరు – ధనవంతుడు” గొప్ప బైబిల్ నాటకం, కీర్తిశేషులు గుమ్మడి జయరాజు కుమారుడు జీవన్ కుమార్ బృందం తో నాటక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి అందరినీ ప్రేమతో ఆహ్వానిస్తున్నామని రెవరెండ్ ఫాదర్ చేబ్రోలు జోసెఫ్ తంబి తెలియజేశారు.

### అరుదైన రక్తం ఏబి పాజిటివ్ టైప్ 2ను సకాలంలో దానం చేసి

# నిండు ప్రాణాన్ని కాపాడిన రైల్వే ఉద్యోగి మహేష్

**రక్తదానం చేయండి నిండు జీవితాన్ని కాపాడండి**

**గుంతకల్లు జనవరి 30 సూర్య న్యూస్** పట్టణంలోని సాయి క్రిష్ణ హాస్పిటల్ నందు అరుదైన రక్తం ఏబి పాజిటివ్ టైప్ టు రక్తం సాయి కృష్ణ హాస్పిటల్ నందు కర్నూలు



జిల్లా చిప్పగిరి మండలం దేగులపాడుకు చెందిన ఐదు సంవత్సరాల చిన్నారి కి రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్రదించగా గుంతకల్లు పట్టణంలోని మోదీనా బాద్ కు చెందిన రైల్వే ఉద్యోగి మహేష్ కి లెజెండ్ ఆర్గనైజేషన్ నుండి సమాచారం ఇవ్వడంతో వెంటనే గోపి బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తదానం చేశారు. సకాలంలో స్పందించిన రక్తదాతలకి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యలతో ఆరోగ్యం బాగుండాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నామనీ రంజాన్ తెలియజేశారు.

### గాంధీజీని ప్రతి ఒక్కరూ

# ఆదర్శంగా తీసుకోవాలి

**సర్పంచ్ శాంతకుమారి**



**రుద్రవరం జనవరి 30 సూర్య న్యూస్** మండలంలోని నరసాపురం గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంత కుమారి, నర్సాపురం వైద్యాధికారి డి. బాబు, హెల్త్ అసిస్టెంట్ ఏ. నాగప్రసాద్ మరియు ప్రాథమిక వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రతి ఒక్కరూ గాంధీ గారిని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

## మహాత్మాగాంధీ వర్ధంతి,నాయకుల నివాళులు



**మహబూబాబాద్ జనవరి 30 సూర్య న్యూస్** బయ్యారం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కిషన్ నాయక్,యూత్ కాంగ్రెస్ సెక్రటరీ తమ్మిశెట్టి వెంకటపతి,మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మండ నాగరాజు,బోడ రమేష్,పగడాల శ్రీనివాస్,పోతుగంటి సుమన్,నాగరాజు,ఎర్రిపోతుల మధుకర్ రాజు,ఏనుగుల రాకేష్,షేక్ భాషా,బరిగల ఉపేందర్,శ్రీధర్,వీరన్న,ర చ్చ చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

### ధర్మవరం డిఎస్పి ని మర్యాదపూర్వంగా కలిసిన

# మిరియాలు అంజి



**ధర్మవరం జనవరి 30 సూర్య న్యూస్** ధర్మవరం డియస్పి గా బాధ్యలు స్వీకరించిన హేమంత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా మిరియాల అంజి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిరియాల అంజి మాట్లాడుతూ డిఎస్పి హేమంత్ కుమార్ రావడం చాలా సంతోషకరం ఉందని, అదేవిధంగా భవిష్యత్తులో ఆయన ఉన్నత శిఖరాలకు వెళ్లాలని కోరుకుంటున్నామన్నారు.

### ఘనంగా జాతిపిత

# మహాత్మా గాంధీ వర్ధంతి

**నివాళి అర్పించిన ఆర్యవైశ్య సంఘం**

**యాడికి జనవరి 30 సూర్య న్యూస్** మండలంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.



పండితుడు పూజారి దత్తు స్వామి మంత్రోచ్ఛారణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం, వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ అమరహే భారతమాత కు జై అంటూ నినాదాలు చేశారు.భారతావనికి స్వాతంత్రం సాధించేందుకు పాటుపడిన వాళ్లలో ముఖ్యుడైన మహాత్మా గాంధీ గురించి కొనియాడడం జరిగింది. క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం ఉద్యమాలలో చురుకుగా పాల్గొని భారతావనికి బ్రిటిష్ వారి చెర నుంచి స్వాతంత్రం సాధించడం, శాంతియుత మార్గంలో గాంధీజీ చూపించిన పోరాట పటిమలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ ఆదిత్య పవన్, జీఎస్టీ రవి, శేఖర్, ప్రదీప్, విశ్వనాథ్ , సతీష్,రవ్వా రాము, లక్ష్మీ నారాయణ,ఎమ్మెస్,కేదార్, తదితర వాసవి కన్యకా పరమేశ్వరీ సంఘం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# హైవే బస్టాండును వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి

## ఆర్టీసీ ఆర్ఎంకు వైసీపీ నేత తన్నీరు వినతి

**జగ్గయ్యపేట జనవరి 30 సూర్య న్యూస్** హైవే బస్టాండ్ ను వెంటనే వినియోగంలోకి తేవాలని ఆర్టీసీ ఆర్ఎం దానంకు వైసీపీ నియోజక వర్గ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు గురువారం వినతి పత్రం ఇచ్చారు. విజయవాడలో పండిత్ నెహ్రూ బస్టాండ్లో ఆర్ ఎం ను కలిసిన తన్నీరు పూర్తయికూడా వినియోగానికి నోచుకోని హైవే బస్టాండ్ దుస్థితిని ఆయనకు వివరించారు.జగ్గయ్యపేట పట్టణానికి అనుబంధంగా నేషనల్ హైవే లో ఆటోనగర్ పక్కన సంవత్సరం క్రితం హైవే బస్టాండ్ ను సుమారుగా రూ. కోటి ఖర్చుతో నిర్మించారు.ప్రయాణికులకు హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం ఇతర సుదూర ప్రాంతాలకు తిరిగే వారికి సౌకర్యవంతంగా ఉండటం కోసం సర్వాంగ సుందరంగా హైవే బస్టాండ్ ను తీర్చి దిద్దారు.టాయిలెట్స్ తో సహ అన్ని పూర్తి చేశారు.సంవత్సరం క్రితం అప్పుడు ఆర్టీసీ ఎండి గా



ఉన్న ద్వారక తిరుమల రావు ఆధ్వర్యంలో హైవే బస్టాండ్ ను ప్రారంభించారు.అప్పటి నుండి ఈ బస్టాండ్ నిరుపయోగంగా ఉండటం చేత అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని తన్నీరు ఆర్ఎం కు తెలియజేసారు.హైవే బస్టాండ్ నిరుపయోగంగా ఉండటం చేత ప్రయాణికులు హైవేలోనే బస్సులు ఎక్కటం దిగటం ఎండలో, వానలో లగేజీలతో ఇబ్బంది పడటం, రాత్రి పూట మహిళలకు తగిన భద్రత హైవేలో లేకపోవటం చేత ఈ ప్రాంత ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు.పూర్తయిన హైవే బస్టాండ్ ను వెంటనే బస్సులు ఆపి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తేవాలని ఈ ప్రాంత ప్రయాణీకుల కష్టాలు తీర్చాలని ఆర్ఎం కు తెలియజేశారు.

### వైకాపా మండల కో కన్వీనర్‌గా

# ముద్దటమాగి లక్ష్మన్న

**హొళగుంద జనవరి 30 సూర్య న్యూస్** మండలంలోని ముద్దటమాగి గ్రామానికి చెందిన మాజీ వాలంటీరు మొదట మాజీ లక్ష్మన్నను వైకాపా మండల కన్వీనర్ గా నియమించారు.



చాలా కాలంగా పార్టీలో ఉం టూ వాలంటరీగా పనిచేస్తూ ఎన్నికలలో వైకాపా పార్టీ కోసం స్వతహాగా రాజీనామా చేసి పార్టీ అభివృద్ధి కోసం సేవలో అందించిన ముద్దట మాగి లక్ష్మన్నకు పార్టీ పెద్దలు, మరియు ఆలూరు తాలూకా ఎమ్మెల్యే విరుపాక్షి తనకు ఈ అవకాశాన్ని ఇవ్వడం ఎంతో గర్వించదగ్గ విషయమని కో కన్వీనర్ గా ఎన్నికైన ముదటమాగి లక్ష్మన్న అన్నారు. అంతేకాకుండా తనను నమ్మి ఈ పదవి కట్ట పెట్టినందుకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు ముఖ్యంగా వైకాపా ఆలూరు తాలూకా ఎమ్మెల్యే విరుపాక్షి కి తాను ఎంతో రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రజల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమం కోసం ప్రజల సమస్యలపై పోరాడుతానని అన్నారు.

### స్పర్శ - లేప్రసి కార్యక్రమాన్ని

# సద్వినియోగం చేసుకోండి

**వైద్యాధికారి బాబు**

**రుద్రవరం జనవరి 30 సూర్య న్యూస్** మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం స్పర్శ - లేప్రసి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ




సందర్భంగా వైద్యాధికారి డి.బాబు మాట్లాడుతూ స్పర్శ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు వ్యాధి లక్షణాలను క్రింది విధంగా గుర్తించాలని తెలిపారు. చర్మంపై స్పర్శ లేని రాగి రంగులో మచ్చలు ఏర్పడుట, చర్మం పొడిగా ఉండుట, కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, ముక్కు దిబ్బడ, ముక్కులో నుండి రక్తం కారడం, అరచేతులు మరియు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం తిమ్మిర్లు రావడం, చేతులు మరియు కాళ్లలో జబ్బులు రావడం, తెలియకుండానే చేతుల్లో నుండి వస్తువులు పడిపోవడం, కాళ్లు మరియు చేతి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని లేదా మీ దగ్గర్లోని ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు లేదా ఆరోగ్య సిబ్బందిని వెంటనే కలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంత కుమారి, ఎం పి హెచ్ సి ఓ నాగప్రసాద్, వీఆర్వో ఓబయ్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### లంచం తీసుకుంటూ...

# ఏసీబీకి పట్టుబడ్డ ఎస్సై





**మదనపల్లె జనవరి 30 సూర్య న్యూస్** రామసముద్రం ఎస్సై ఓ లారీ యజమాని దగ్గర లంచం తీసుకుంటూ గురువారం సాయంత్రం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గం లోని రామసముద్రం మండలంలో ఎస్సైగా పనిచేస్తున్న వెంకటసుబ్బయ్య ఏటవాకిలికి చెందిన లారీ ప్రమాదానికి సంబంధించిన కేసులో ఓ వ్యక్తి వద్ద 20 వేలు లారీ యజమాని దగ్గర లంచం డిమాండ్ చేశాడు. దీంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారు వలపన్ని పెట్రోల్ బంకు వద్ద ఎస్ఐని పట్టు కున్నారు. అయితే రామసముద్రంలో ఏసీబీ అధికారులు ఎస్ఐ ని పట్టుకున్నారని తెలియడంతో కలకలం రేపుతోంది. నిందితుడి అరెస్టు వివరాలను మరికొంత సేపట్లో వెల్లడించనున్నట్లు డిఎస్పి తెలిపారు.

### యాడికి జడ్పీ హైస్కూల్ పరిశుభ్రత కొరకు జేసీ

# అభిమానుల చేయూత

**సొంత ఖర్చులతో క్లీన్ చేయించిన జెసి అభిమాని విశ్వనాధ్**

**యాడికి జనవరి 30 సూర్య న్యూస్ :** తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏపుగా పెరిగిన కంపచెట్లను, గడ్డి మొక్కలను






టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి అభిమాని అయిన లియోక్లబ్ అధ్యక్షుడు, విజన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విశ్వం జేసీబీ ద్వారా సొంత ఖర్చుతో శుభ్రం చేయించడం జరిగింది. బుధవారం రోజున సోషల్ మీడియా లో ఈ కంప చెట్ల లో పాములు తిరుగుతున్నట్టు వీడియో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే. సామాజిక భాద్యత తో తక్షణమే స్పందించిన విశ్వం ను హై స్కూల్ స్టాఫ్ , గ్రామస్థులు అభినందించారు.. ఈ కార్యక్రమంలో యాడికి టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, తిరుపురం నీలకంఠ ,గుండా నారాయణస్వామి, రామ చంద్ర , సుభాన్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట స్వామి, రవి,నాగరాజు, తిరు,శివ, కుమార్, చందు, ఫిరోజ్, నరేష్ స్కూల్ హెడ్ మాస్టర్ నాగన్న, ఉపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు పాల్గొనడం జరిగింది.

### ఎంపీ కేశినేని చిన్ని అండదండలతో యథేచ్ఛగా నియోజకవర్గం నుంచి

# తెలంగాణకు ఇసుక అక్రమ రవాణ

## నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గురువారం పాత్రికేయుల సమావేశంలో నియోజక వర్గంలో ఇసుక అక్రమ రవాణా గురించి మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు,అధికార పార్టీ నాయకులు కనుసైగలలో ఇసుక తెలంగాణకు అక్రమ రవాణా జరుగుతుంది.ఇసుక అక్రమాన్ని చేసింది గాక నది ప్రవాహాన్ని డైవర్షన్ కూడా మార్చారు, దానితోటి రైతులు పంటలకు నీరు అందుకా గగ్గోలు పెడుతున్నారు.ఈ నది ప్రవాహాన్ని డైవర్షన్ మార్చడం వల్ల రానున్న ఎండాకాలంలో ఎనిమిది గ్రామాల మంచినీటి సరఫరా అయ్యే స్కీం ఏదైతే ఉందో ఆ బోర్లుకి నీళ్లు అందక అది ఆగిపోతుంది.ఇంతకు ముందు ఎంపీగా పని చేసిన కేశినేని నాని ఏనాడు ఇలాంటి పనులు చేయలేదు. ఆయన ఎప్పుడూ టాటా ట్రస్టులు పెట్టి ప్రజలకు సేవలు, విజయవాడ పార్లమెంటు అభివృద్ధి కోరుకొన్నాడే తప్ప ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డాలేదు.



ఈరోజు ఇసుక అక్రమ రవాణా ఎవరు నడుపుతున్నారో అని అక్కడ ఉన్న లారీ డ్రైవర్లు, జెసిపి ఆపరేటర్లు అడిగిన చెప్తున్నారు ఇది విజయవాడకు సంబంధించింది కేశినేని చిన్నివి చెప్పుతున్నారు.ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపించి ప్రజలకి మంచి చేస్తారు అనుకుంటే మీరు దోచుకోవటం పంచుకోవడం లాగా ఉంది. ఈ దోచు కోవటానికైనా మిమ్మల్ని గెలిపించింది..? అధికారులందరూ నిద్రపోయారు, పోలీస్ అధికారులు రెవిన్యూ డిపార్ట్మెంట్, మైనింగ్ అధికారులు చూస్తూ ఉంటున్నారే తప్ప ప్రజల సొమ్ము గండి కొడుతుంటే ఆపే దిక్కే లేదు.సంపద సృష్టించడం అంటే ఏదో అనుకున్నాం సంపద సృష్టించడం అంటే అక్రమంగా ఇసుక మాఫియా చేయడమా? అని మండిపడ్డారు ఏదైతే ఈ ఇసుక అక్రమ రవాణా ఉందో మీరు ఆపకపోతే వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ప్రజాసంఘాలని వామపాక్షాల్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వర్జిన్ మీడియా లిమిటెడ్ ఆధ్వర్యంలో

# అనాధ పిల్లలకు స్వెటర్లు , బకెట్స్ పంపిణీ

**ఒక పూట బోజనాలు అందజేత**

**పాడేరు జనవరి 30 సూర్య న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా వర్జిన్ మీడియా లిమిటెడ్ బృందం చెండా అయ్యప్ప పి. రాంబాబు ఆధ్వర్యంలో సుమారుగా 80 మంది



పాడేరులోవున్న అనాధ ఆశ్రమంలో వున్న అనాధ పిల్లలకు స్వెటర్స్, స్నానాలకు బకెట్స్, మగ్గులు పంపిణీ చేశారు. దీనితో పాటు ఒక పూట బోజనాలు కూడా అందజేసారు. ఈ సందర్భంగా వర్జిన్ మీడియా లిమిటెడ్ ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ... సేవలో భాగంగానే పాడేరు మండల కేంద్రంలో ఉన్న అనాధ ఆశ్రమంలో వున్న అనాధ పిల్లలు ఇవ్వడమైనదని, గతంలో హుకుంపేట మండలం సన్యాసమ్మా పాలెం గ్రామంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ కూడా చేశామని అన్నారు, మా బృందం సభ్యులు కలిసి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు, మా సంస్థ అల్లూరి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా వున్నామని అన్నారు. ఈ సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనాధ పిల్లలకు స్వెటర్స్, బకెట్స్, మగ్గులు పంపిణీ చేయడంలో సంతృప్తి ఉందని అన్నారు . మా బృంద సభ్యులు సమిష్టి కృషి తో చేస్తున్నామన్నారు. కాగా చుట్టుపక్క ప్రజలు వర్జిన్ మీడియా లిమిటెడ్ బృందానికి పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వర్జిన్ మీడియా లిమిటెడ్ బృంద సభ్యులు చిన్నయ పడాల్, సునీత, శివ తో పాటు మిగతా సభ్యులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపిన

# మహోన్నతుడు జాతిపిత

**ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్** అహింస అనే అయుధంతో సూర్యుడస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భరతమాతకు దాస్యశృంఖలాల



నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మా గాంధీ అని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగి రాల సౌమ్య పేర్కొన్నారు. బాపుజీ వర్ధంతిని పురస్కరించుకొని కాకానీ నగర్ కార్యాలయంలో పట్టణ పార్టీ, కూటమి నేతలతో కలసి జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి నవాళులు అర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో ముందు వరుసలో నిలిచిన జాతిపిత.. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, కులమత బేధాలను పంటాపంచలు చేశారన్నారు. సత్యాగ్రహం, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని నిరూపించిన సహనశీలి అని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీ జీవితాన్ని విడదీసి చూడలేమన్నారు.

# మీ అమూల్యమైన సేవలకు అభినందనలు

**మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివ కుమార్**

**సీఐ ఇమ్రాన్ భాష, తాసిల్దార్ జనార్ధన్ రాజులను సన్మానించిన కూటమి శ్రేణులు**

**చిన్నగొట్టిగల్లు జనవరి 30 సూర్య న్యూస్** సీఐ ఇమ్రాన్ భాష, తాసిల్దార్ జనార్ధన్ రాజుల అమూల్యమైన సేవలు పలువురికి ఆదర్శప్రాయమని క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివ




కుమార్ కొనియాడారు. గురువారం క్లస్టర్ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు సీఐ ఇమ్రాన్ భాష,తాసిల్దార్ జనార్ధన్ రాజులను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలను కప్పి పుష్ప గుచ్చాలను అందించి తమ అభినందనలను తెలియజేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ విధినిర్వహణలో సీఐ ఇమ్రాన్ భాష,తాసిల్దార్ జనార్ధన్ రాజు, వి ఎస్ చంద్రశేఖర్ లు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులతో ప్రశంస పత్రాలను అందుకున్నారని అన్నారు. ఉత్తమ సేవలే ఎల్లప్పుడూ కొనియాడభడతా యన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ నేచర్ తోనే మెలుగుతుందన్నారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరించడంలో తాసిల్దారు జనార్దన్ రాజు, శాంతిభద్రత పరిరక్షణలో సీఐ ఇమ్రాన్ భాషలు ప్రజలకు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు. ఇలాగే ప్రజలకు మరింత సేవాభావంతో మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు. సీఐ ఇమ్రాన్ భాష, తాసిల్దార్ జనార్దన్ రాజులు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి శ్రేణులు అందిస్తున్న సహకారం మరింతగా తోడ్పాటును అందిస్తున్నదని అన్నారు. మీ ఆదరాభి మానాలు మరువలేమంటూ కూటమి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర మాట్లాడుతూ బాక్రా పేట రూరల్‌సిఐ ఇమ్రాన్ భాష కు ఉత్తమ అవార్డులు రావడంతో భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర మరియు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునస్వామి నాయుడు,మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం, నీటి తీరువ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, మండల మైనారిటీ నాయకుడు తోట మస్తాన్, హైదర్వల్లి, సురేష్ నాయుడు, మౌలాలి, చిట్టి కృష్ణయ్య, చిట్టిబాబు నాయుడు, సురేంద్ర నాయుడు, కరీముల్లా, మురళి, నాగభూషణం, రెడ్డప్ప, వెంకటరామయ్య, కాకి రమణ, మల్లీ, మునికుమార్, కిషోర్, వెంకీ, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోల్పోయి

# 420 రోజులవుతుంది

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్**

**మహబూబాబాద్ జనవరి 30 సూర్య న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోల్పోయి 420 రోజులు అవుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్



అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతు న్నారని. రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను ప్రతి రోజు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని తాత గణేష్ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని,మహాత్మాగాంధీ ఆశయాలకు వారసులమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ..ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తుందని విమర్శించారు.వివిధ రకాల పంటలు పండించిన రైతులకు మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు.కేసీఆర్ హయాంలో ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించారని అన్నారు.రైతు భరోసా రాక,రుణమాఫీ జరగక నిస్పృహకు గురైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు...

# యం.ఉచ్చిరప్పకి ఘన సన్మానం

**దేవనకొండ జనవరి 30సూర్య న్యూస్** పదవి విరమణ పొందిన జెడ్పి హెచ్ఎస్ ఉపాధ్యాయుడు యం. ఉచిరప్ప కు









విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు తెలిపారు. మండల పరిధిలో ని గుండ్లకొండ జెడ్ పి హెచ్ ఎస్ ఉపాధ్యాయుడు యం.ఉచిరప్ప పదవి విరమణ పొందిన నేపథ్యంలో వారికీ శుక్రవారం రోజు పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు,తోటి ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సత్కరించారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని తెలిపారు.పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో చాలాకాలం పనిచేసి విద్యార్థులకు సేవలందించారని అన్నారు.అంకితభావంతో పనిచేసి విద్యార్థుల, పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయుడు యం.ఉచిరప్పను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు పదవీ విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగ నిర్వహణలో తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామప్రజలు, పాండురంగస్వామి, తిమ్మారెడ్డి, విజయనిమాలదేవి, ఎం రంగస్వామి, జగన్నా

## ట్రిపుల్ ఐటీలో త్యాగరాజ స్వామి

# ఆరాధన మహోత్సవం

**వేంపల్లె జనవరి 30 సూర్య న్యూస్** ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ట్రిపుల్ ఐటి గాత్ర



విభాగం విద్యార్థులు పంచరత్న కృతులు, దివ్య నామ సంకీర్తనలను ప్రదర్శించారు గాత్ర అధ్యాపకులు ఎం.జ్యోతిశ్వరన్, శ్రీలక్ష్మి లు తమ విద్యార్థుల బృందంతో సంగీతం అందించారు సాంస్కృతిక కళా విశిష్టతను ఆధునిక సమాజంలో వీటి అవసరాన్ని తెలియపరిచారనీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అభినందించారు. అంతేకాకుండా డైరెక్టర్ ని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ ఏఓ రవికుమార్, క్యాంపస్ మెయింటనెన్స్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రెడ్డి, లలిత కళా విభాగధిపతి మోహిద్దిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రిప్పు పరికరాల పై రుణం చెల్లించండి

**ఉద్యాన అధికారి ఓ.జైశ్రీ**

**ఉదయగిరి జనవరి 30 సూర్య న్యూస్** డ్రిప్పు పరికరాల రుణం చెల్లించుట కొరకు ఉదయగిరి ఉద్యాన అధికారి ఓ. జైశ్రీ గురువారం అప్పసముద్రం గ్రామం నందు గల





రైతులకు తెలియజే యడం జరిగింది. ఈ నెల 31 బిందు సేద్య రుణాలు చెల్లించుటకు స్పెషల్ డ్రైవ్ గా కలెక్టర్ చేపట్టిన టువంటి కార్యక్రమం నందు మాట్లాడుతూ, డ్రిప్ అప్లై చేస్తున్న టువంటి రైతులు అందరూ డబ్బులు చెల్లించి వారు పరికరాలను అందుకోవచ్చు ఈ సందర్భంగా తెలియజేయడం తెలియజేశారు. అదేవిధంగా సంబంధిత రైతులు గ్రామ స్థాయిలోని రైతు సేవా కేంద్రంలో గల గ్రామ వ్యవసాయ సిబ్బందికి తెలియపరచి వారి వద్ద ఉన్నటువంటి రుణం ఎంత ఉందో తెలుసుకొని అందులో ఉన్న రుణమును ఈనెల 31 జనవరి రోజున కట్టాలని తెలియజేశారు.

## మహాత్ముని మార్గం

# అనుసరణీయం

**జగ్గయ్యపేట జనవరి 30 సూర్య న్యూస్** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ రోడ్డు లోని పార్టీ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ



చిత్రపటానికి పట్టణ జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహాలతో బ్రిటిష్ వారితో పోరాడి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని, మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, కాశీ కిషోర్, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, జనసేన నాయకులు కోసూరి ప్రహ్లద్, ఆవాల భవానీ ప్రసాద్, చిన్ని దుర్గారావు, కాకర్ల లక్ష్మీ నారాయణ, చిన్ని దుర్గారావు, నాగంళ్ల సందీప్, మేదూరి వెంకటాద్రి (బబ్లూ),పానుగంటి శ్రీనివాసరావు,పోలంపల్లి బాలకోటి, అల్లా బక్షు, మొవ్వా రాము తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు వాలంటీర్ విభాగ అధ్యక్షుడిగా

# సిబెళగల్ మండల వాసి శెట్టి బలిజ మల్లికార్జున

**సి.బెళగల్ జనవరి 30 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోడుమూరు నియోజకవర్గంలోని పలు విభాగాలకు అధ్యక్షులను నియమించింది . ఈ నియమకాలలో సి.బెళగల్ మండలానికి చెందిన శెట్టి బలిజ మల్లికార్జునకు వాలంటీర్ విభాగంలో కోడుమూరు నియోజకవర్గ అధ్యక్షునిగా పార్టీ అధిష్టానం నియమించింది. నా మీద నమ్మకముంచి



వాలంటరీ విభాగానికి కోడుమూరు నియోజకవర్గంలో వాలంటరీ విభాగానికి అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జివర్యులు డాక్టర్ ఆదిమూలపు సతీష్ కి , మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కి ధన్యవాదాలు అంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రణాళికలు పంపాం...మంజూరైతే అభివృద్ధి చేస్తాం..!

**మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరు..!...ఉదయం 11:30 దాటిన ప్రారంభం కానీ సర్వసభ్య సమావేశం...?**

**గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేశాం..!...ఆలస్యంగా ప్రారంభమైన సర్వసభ్య సమావేశం..!**

**హొళగుంద జనవరి 30 సూర్య న్యూస్** ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం





నామమాత్రంగా ఆలస్యంగా జరిగింది. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్ బి అధ్యక్షతన, జడ్పిటిసి కురువ బొజ్జమ్మ, ఎంపీడీవో విజయ లలిత,ఈవోపిఆర్డి చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11:30 దాటిన ప్రారంభం కాకపోవడంతో వచ్చిన ప్రజాప్రతినిధులు అధికారులు అటు ఇటు తిరిగి కాలయాపన చేశారు. ఆపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం గత సమావేశంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదులపై ఇంతవరకు ఏం చేశారో అన్న విషయాన్ని కూడా అధికారులు తెలపలేదు. అయితే ఇవన్నీ పక్కనపెట్టి ఉదయాన్నే మండలంలోని పలు గ్రామాల సమస్యలపై దృష్టి సారించాల్సిన అధికారులు మాత్రం సమావేశాన్ని 12 గంటలకు ప్రారంభించి, వరకు రెండు గంటల లోపే అరకొరగా సమస్యలను చర్చించి సమావేశాన్ని ముగిసి వేయడంతో అధికారులకు గ్రామాల అభివృద్ధి పట్ల ఎంత శ్రద్ధ ఉందో ఇట్టే అర్థమవుతుంది అని పలువురు, ప్రజాప్రతినిధులు ఆవేదనను వ్యక్తపరిచారు. అంతేకాకుండా ఈ సమావేశంలో





ముఖ్యంగా సులువాయి, ఇంగళదహాల్ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామ పాఠశాలకు స్కూల్ కాంప్లెక్స్ లో కేటాయించాలని సంబంధిత అధికారులకు విన్నవించారు. అలాగే పొదుపు మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు రకాల రుణాలను బ్యాంకుల ద్వారా వారికి అందించి స్త్రీ స్వయం శక్తి అభివృద్ధి కోసం తోడ్పాటునందిస్తుందని ఏపీఎం సూర్య ప్రకాష్ అన్నారు. అలాగే వలసల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని ఉపాధి పనుల ద్వారా వారికి సరైన సమయంలో ఉపాధిని కల్పిస్తున్నట్లు ఉపాధి ఏపీవో భక్తవత్సల్యం అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో కూటమి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటై పలు అభివృద్ధి సంక్షేమ పథకాల లో భాగంగా సిసి రోడ్లు డ్రైనేజీలను నిర్మించి అభివృద్ధికి బాసటగా నిలుస్తోందనే పిఆర్ఏఈ యమునప్ప అన్నారు. అదేవిధంగా వస్తున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని హొళగుంద మరియు సమతగిరి ఎల్లార్తి గ్రామాలలో నీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వానికి ఇప్పటికే ప్రణాళికలను పంపమని అవి మంజూరు అవుతే వాటి పనులలో ప్రారంభిస్తామని రామ్



లీలా అన్నారు. అయితే పలువురు ప్రజాప్రతినిధులు మాత్రం మూడు నెలలకు ఒకసారి జరిగే ప్రజాప్రతినిధుల మండల సర్వసభ్య సమావేశంలో ప్రతిసారి షరా మామూలే గా సమస్యలు ఉంటాయని అయితే వాటిని అధికారులకు విన్నవించినా, ఫలితం లేదని అన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రణాళికలు పంపాం - మంజూరై వస్తే, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం అంటూ చల్లగా అధికారులు జారవిడవటం చూస్తే, అధికారులకు ప్రజా సమస్యల పట్ల ఎంత శ్రద్ధ ఉందో అర్థం అయిపోతుంది అని పలువురు మాట్లాడుకున్నారు. మరి సర్వసభ్య సమావేశంలోనైనా ప్రజాప్రతినిధుల సమస్యలు పరిష్కారం కాపాడతాయా లేదా అన్నది వేచి చూడాలి మరి..! ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పంచాయతీ సెక్రటరీలు రాజశేఖర్ గౌడ్, రాజకుమార్ రంగస్వామి, నాయకులు ఈసా ,చలువాది పంపాపతి, హనుమప్ప, తదితర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 31 జనవరి, 2025

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి
# పాలాభిషేకం

**చిప్పగిరి జనవరి 30 సూర్య న్యూస్** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మండల కేంద్రమైన




చిప్పగిరి ఎస్సీ కాలనీలో పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదలింగ మాదిగ ఆధ్వర్యంలో, ఎంఆర్పీఎస్ చిప్పగిరి మండల అధ్యక్షుడు జి.ఎస్ నెట్టికంటయ్య మాదిగ అధ్యక్షతన కాలనీ మాదిగల అందరితో కలిసి జై మాదిగ జై జై మాదిగంటు నినాదాలు చేస్తూ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాదిగల గొప్పతనాన్ని వర్ణించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదలింగ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డప్పుల వేల గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏబిసిడి వర్గీకరణ సాధించడమే ఎమ్మార్పీఎస్ యొక్క అంతిమ లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్క మాదిగ చాలా హైదరాబాద్ తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లమల ఫారెస్ట్ భూమిలో
# అక్రమ పైప్ లైన్

### గుర్తించి పైప్ లైన్ తొలగింపు


**మహానంది జనవరి 30 సూర్య న్యూస్** మహానంది ఫారెస్ట్ భూమిలో అక్రమంగా పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో... దానిని గుర్తించి అటవీ శాఖ తొలగించినట్లు సమాచారం.



మండలంలోని గాజులపల్లి ఆర్ఎస్ సమీపంలోని తెలుగు గంగా ప్రధాన కాలువ కట్టనుండి దాదాపు కిలోమీటర్ పైనే పోడు వ్యవసాయ భూమికి భూగర్భంలో పైప్లైన్ ఏర్పాటు అనధికారికంగా ఏర్పాటు చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. ఆలస్యంగా గుర్తించిన అటవీశాఖ గుట్టు చప్పుడు కాకుండా దానిని తొలగించినట్లు తెలిసింది. అటవీ ప్రాంతంలో కిలోమీటర్ పైనే పైప్లైన్ నిర్మాణం చేస్తున్నప్పుడు అటవీ శాఖ ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేయలేదు అనేది ప్రశ్నార్థకంగా మారినట్లు తెలుస్తుంది. కొందరు అటవీశాఖ వారి సహాయ సహకారాలతో పైప్లైన్ నిర్మాణం ఏర్పాటు చేసుకున్నారని కానీ రొక్కం లకారాల విషయంలో తేడా రావడంతో పైప్ లైన్ తొలగించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయంగా ఒత్తిళ్లు రావడంతో మొదట చూసి చూడనట్లు వ్యవహరించారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ వ్యవహారంపై కేసు నమోదైన అటవీ శాఖ బయటికి వెల్లడించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నట్లు తెలుస్తుంది. కేసు నమోదు అయినా కూడా కేవలం జరిమానా విధించే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఒత్తిళ్ళ కారణంగానే నామాత్రంగా అటవీశాఖ కేసు నమోదు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ధర్మవరంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన
# బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్

**ధర్మవరం జనవరి 30 సూర్య న్యూస్** పట్టణంలో శాంతినగర్ 4 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బోయ పెద్ద లింగమయ్య,చిన్న లింగమయ్య,వారి అనుచరులు




జిల్లా అధ్యక్షులు శేఖర్ స్వామి మరియు మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బిజెపి పార్టీలో చేరడం జరిగింది. వారికి శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి యమ్ శేఖర్ వారికి కండువా వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఈ సమావేశంలో మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ మూడుసార్లు జాతీయ కార్యదర్శిగా పనిచేసినటువంటి దేశంలో అతిపెద్ద రాష్ట్రమైనటువంటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి కో ఇన్చార్జిగా అండమాన్ నికోబార్ దీవులకు ఇన్చార్జిగా ఉన్నటువంటి మనందరం ముద్దుగా పిలుచుకునే సత్య కుమార్ యాదవ్ ను ఈ యొక్క నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఏప్రిల్ నాలుగవ తేదీ ధర్మవరం శాసనసభ నియోజకవర్గం ఎర్రాయిపల్లి లో అడుగు పెట్టినప్పుడు ఈ యొక్క శాసనసభ నియోజకవర్గంలో అరాచక వాదుల యొక్క గుండెల్లో గుబులు మొదలైంది పంచాయతీలు చేసే పెద్ద మనుషులందరూ కూడా పారిపోవడం జరిగింది ఎప్పుడైతే ఏప్రిల్ నాలుగవ తేదీన సత్య కుమార్ యాదవ్ ఈ నియోజకవర్గంలో అడుగు పెట్టాడో ఆ రోజే ఈ భూకబ్జాదారులు భూములు ఆక్రమించేవారు పేదలను బడుగు బలహీన వర్గాలను భయపెట్టాలనుకునే వాళ్ళు ఒక రకంగా ఆలోచన చేశారు సత్యకుమార్ యాదవ్ ఎక్కడి నుంచో వచ్చాడు ఇక్కడ ఏమి గెలుస్తాడో లక్ష మెజారిటీతో గెలుస్తాం కోట్లలో బెట్టింగులు వేశారు కానీ ధర్మవరం శాసనసభ నియోజకవర్గం ప్రజలు బడుగు బలహీన వర్గాలకు సంబంధించినటువంటి వ్యక్తులు సత్య కుమార్ యాదవ్ అఖండ మెజార్టీతో గెలిపిస్తే శాసనసభ్యుడు అయిన తర్వాత చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో అత్యంత విలువైనటువంటి శాఖ అయినటువంటి వైద్య ఆరోగ్య శాఖ ను కేటాయించడం జరిగింది. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలనేటువంటి వ్యక్తులు అందర్నీ కూడా పార్టీలో చేర్చుకొని తీరుతాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఐదు సంవత్సరాలు అనే అరాచకాలు చేసి అలాంటి అరాచక వాదులను పేద బడుగు బలహీన వర్గాలను దోపిడీ చేసిన ఏ వ్యక్తిని కూడా పార్టీలో చేర్చుకోము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కార్యాలయ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, అంబటి సతీష్, ధర్మవరం టౌన్ అధ్యక్షులు జింక చంద్ర, సాకే ఓబులేసు ,డోల రాజారెడ్డి, గోట్లురు చంద్ర, బిజెపి నాయకురాలు లీలావతి, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, కృష్ణాపురం షాహిన్నా అహ్మద్, బోయ పెద్ద లింగమయ్య, బోయ చిన్న లింగమయ్య, బోయ గంగాధర్, బోయ వేణుగోపాల శర్మ, గరుడాంపల్లి ఈశ్వరయ్య, మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికొండ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి ను కలిసిన ఎమ్మెల్యే శ్యామ్ బాబు

### ముఖ్యమంత్రిని కలిసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, తుగ్గలి రంగ.

**తుగ్గలి జనవరి 30 సూర్య న్యూస్** పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి కొరకు నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శాంబాబు గురువారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీ కలిశారు. ఎమ్మెల్యేతో పాటుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, తుగ్గలి రంగ లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఇరిగేషన్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలనీ ముఖ్యమంత్రి కి తెలియజేశామన్నారు.మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు వలన పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు త్రాగు మరియు సాగునీటికి ఇబ్బందులు ఉండవనీ ,పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పలు ప్రణాళికలను ముఖ్యమంత్రికి అందజేశామన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు.



# డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబుకే చెల్లు

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్** డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబుకే చెల్లు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం



అమలవుతున్న ప్రభుత్వ పనితీరును పరిశీలిస్తే ఎనిమిది నెలల కాలానికే ఎంతో చెడ్డ పేరు వచ్చిందన్నారు.ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు చేయక ప్రజలను మభ్యపెట్టుచున్నారన్నారు.ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను ఇవ్వక పోవడంతోనే ఈ సారి సంక్రాంతి పండుగను కూడా సంతోషంగా చేసుకోలేకపోయామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు.40 సంవత్సరాల అనుభవం, 4 సార్లు ముఖ్యమంత్రి అని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు నాయుడుకు ఎన్నికల సమయంలో రాష్ట్ర బడ్జెట్ గురించి తెలియదా అని ఆయన ప్రశ్నించారు.

## సైనికులుగా పనిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
# బలోపేతం చేసుకుందాం

### రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్** జగన్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి



అమరనాథ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది మాసాలవుతున్నా ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయక ప్రజలను మోసగిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను చూస్తుంటే భయం వేస్తోందంటూ ఇప్పుడు చంద్రబాబు చెప్పుచున్నారని, ఎన్నికల సమయంలో చంద్రబాబు కు ఆర్థిక పరిస్థితి తెలీదా అని ఆయన ప్రశ్నించారు. ఇటీవల చంద్రబాబు తీరును మాజీ ఎంపీ హర్షకుమార్ కూడా విమర్శించారు.వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ,సోషియల్ మీడియా వారిని అధికార పార్టీ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.వారి బెదిరింపులుకు భయపడే ప్రసక్తే లేదన్నారు.రానున్న ఏ ఎన్నికలనైననూ ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుందామని ఆయన పిలుపునిచ్చారు. జగన్ ను మరోసారి సీఎం గా చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

## వాంబే గృహాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి
# చర్యలు తీసుకుంటాం

### 42వ డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్


**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 30 సూర్య న్యూస్** మున్సిపల్ కాలనీలోని వాంబే గృహాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి



శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక 42వ డివిజన్లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమకు మంచినీటి సౌకర్యం సక్రమంగా వచ్చేలా చూడాలని మున్సిపల్ కాలనీ వాంబే గృహాల ప్రజలు విన్నవించగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. మున్సిపల్ కాలనీ వాంబే గృహాల్లోని అన్ని బ్లాకుల్లోని అన్ని ఫ్లోర్లకు మంచినీటి సరఫరా అయ్యేటట్లు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి స్థానిక ప్రజలకు మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. గతంలో ఆదిరెడ్డి భవానీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రత్నంపేటలోని ఆరు బ్లాకులకు కూడా మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని గుర్తుచేశారు. డివిజన్లో నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని శానిటేషన్ సిబ్బంది ఆదేశించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, టీడీపీ నాయకులు మళ్ల వెంకటరాజు, కేవీ శ్రీనివాస్, ఆడారి లక్ష్మీనారాయణ, వానపల్లి శ్రీనివాస్, సావిత్రి తదితరులు వారి వెంట ఉన్నారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో క్యాన్సర్ బాధితురాలికి
# ముఖ్యమంత్రి సహాయ నిధి


**బుక్కరాయసముద్రం జనవరి 30 సూర్య న్యూస్** బుక్కరాయసముద్రం మండలంలో చెన్నంపల్లి గ్రామానికి చెందిన మధ్యతరగతి కుటుంబానికి చెందిన జి.వెంకట లక్ష్మి గత




కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అనంతపురంలో వారు కలిసి వారి పరిస్థితి తెలియజేయడం జరిగింది. సత్య కుమార్ వారి పరిస్థితి చూసి వారు కలిసిన రోజే మంత్రి ముఖ్యమంత్రి ఆఫీస్ కి పంపించి వెంటనే వారికి హైదరాబాదులో ఉన్న బసవతార హాస్పిటల్ లో చికిత్స పొందేలా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 7 లక్షల రూపాయలు విడుదల చేయించారు. ఈరోజు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సమాచారం రాగానే భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు కొనకొండ్లా రాజేష్ వారి ఇంటికెళ్లి ఆ యొక్క లెటర్ అందజేసి భవిష్యత్తులో సత్య కుమార్ యాదవ్ నుంచి మీకు అన్ని సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి వారి కుటుంబం మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి గంగ రాజేష్, బిజెపి మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, దామోదర్, కొండ వెంకటరెడ్డి, దినేష్, రామన్న నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

# అటవీ సంపద...అక్రమ రవాణా...!

**మహానంది జనవరి 30 సూర్య న్యూస్** మహానంది. మండలంలోని గాజులపల్లి ఆర్ఎస్ సమీపంలోని అటవీ ప్రాంతం నుండి గుట్టు చప్పుడు కాకుండా అక్రమ రవాణా ఇలా





సాగుతుంది. కొందరు అటవీ శాఖ సిబ్బంది సహాయ సహకారాలతో యదేచ్ఛగా అటవీ సంపద అక్రమ రవాణా సాగుతుండడం అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యమా లేక కిందిస్థాయి సిబ్బంది పై ఉన్న నమ్మకమా లేక వారితో ఏమైనా పొత్తు కుదరచుకున్నారా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుంది అనే విషయంపై అధికారులకు అవగాహన ఉందా లేదా అనేది పలువురు నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఫ్లెక్సీల తొలగింపు

### కొండపల్లి మునిసిపల్ కమిషనర్ అదేశాలు...ఐనాల్టికైనా తొలిగిస్తున్నారు అంటూ గుసగుసలు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్:** కొండపల్లి మున్సిపాలిటీ, నూతన సమావత్సర మరియు సంక్రాంతి శుభాకాంశాలు అంటూ మొదలైన ఫ్లెక్సీల పర్వం ఇబ్రహీంపట్నం రింగ్



సర్కిల్ చుట్టూ అంటుకుంది..విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారి కి అడ్డంకి మరీ ప్రమాదాలకు గురౌతున్న వాహనదారులు ఫ్లెక్సీలను తొలిగించమని ముమ్మరు వేడుకున్న చర్యలు మాత్రం శూన్యం. మొదటి నెలలో ఉన్న పండగలు అన్ని ముగిశక ఎట్టకేలకు ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన ఆదేశాలతో మున్సిపలిటీ కార్మిక సిబ్బంది రింగ్ చుట్టూ ఉన్న ఫ్లెక్సీలను తొలిగించారు.ఇదిచూసిన స్థానిక వాహనదారులు ఇన్నాళ్టికైనా తొలిగిస్తున్నందుకు సంతోషపడాలంటూ గుసగుసలాడసాగారు.

# రాంపల్లిలో ప్రారంభమైన పశుఆరోగ్య శిభిరం

**తుగ్గలి జనవరి 30 సూర్య న్యూస్** తుగ్గలి మండలం పరిధిలోని రాంపల్లి గ్రామంలోని స్థానికంగా ఉన్న గ్రామ పశువుల కార్యాలయంలో పత్తికొండ నియోజకవర్గ శాసనసభ సభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు రాంపల్లి గ్రామంలో మండల టీడీపీ కన్వీనర్ ఆర్ తిరుపాల్ నాయుడు, గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆర్ శ్రీనివాసులు పశువుల వైద్యాధికారి వారి మిత్ర బృందం గ్రామంలోని రైతుల పశువులను పరిశీలించి పశువులకు ఆరోగ్య సంబంధమైన వైద్య సేవలు చేశారు.ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ రాంపల్లి తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ గ్రామంలోని గ్రామ ప్రజల రైతులకు ఉన్న పెంపుడు జంతువులైన ఆవులు,ఎద్దులు,గేదెలకు,గొర్రెలకు, మేకలకు మొదలైన పశువులకు ఆరోగ్య సమస్యలకై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశు వైద్య శిభిరాలను ఈనెల 20 వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తుండడంతో రాంపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని



ప్రారంభించడం సంతోషమని,పశువుల అనారోగ్య సమస్యలకు వైద్యాధికారి ఏదకు రాని పశువుల పశువులకు చికిత్స చేసి, కృత్రిమ గర్భదారణ చేసిన పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి,గ్రామంలోని సన్న జీవుల నట్టల నివారణకు మందులు టీకాలు వేసి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని మండల టీడీపీ కన్వీనర్ తిరుపాల్ నాయుడు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాంపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆర్ శ్రీనివాసులు,పశు వైద్య సిబ్బంది పశు సంవర్ధక సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కదారి పట్టిన ఉచిత ప్రసాదం

### మంత్రి లోకేష్ కు ఫిర్యాదు చేసిన భక్తుడు

### సెక్యూరిటీ గార్డును తొలగించిన ఈవో

**శ్రీకాళహస్తి జనవరి 30సూర్య న్యూస్** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఎక్కడ ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారులు పట్టించుకోరు. ఫిర్యాదు చేసినా స్పందించరు.



భక్తుల బాధలు కనిపించవు. గత వైసీపీ ప్రభుత్వంలో లాగానే కూట మి ప్రభుత్వంలో కూడా అదేవి ధంగా కొనసాగుతోంది. ఈవో మొదలు అటెండర్ వరకు దాటవేత విధానాన్ని అవలంబిస్తున్నారు. ఏం జరిగినా తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చిన్న విషయంలో జోక్యం చేసుకుంటే అప్పుడు మాత్రమే ఈవో స్పందించారు. ఆలయం లోని 16 కాళ్ల మండపంలో భక్తులకు ఉచిత ప్రసాదం అందిస్తారు. అయితే భక్తులకు పంచాల్సిన ఉచిత ప్రసాదాన్ని దేవస్థానం సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు, హోంగార్డులు, ఎస్పీఎఫ్ సిబ్బంది తమకు కావలసినంత కవర్లలో తీసుకెళుతున్నారనే ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఈనెల 28వ తేదీన ఒక భక్తుడు ఉచిత ప్రసాదం తీసుకోవడానికి రాగా ప్రసాదం ఉన్నా కూడా లేదని అర్చకుడు సమాధానం చెప్పడంతో ఆ భక్తుడు వాదనకు దిగాడు. అదే సమయంలో ఒక మహిళా సెక్యూరిటీ గార్డు కవర్లో ప్రసాదం తీసుకెళ్తుండగా భక్తుడు ప్రశ్నించాడు. ప్రశ్నించిన భక్తుడుపై మహిళా గార్డు దురుసుగా ప్రవర్తించారు. దీనిపై ఆ భక్తుడు ఎంతో ఆవేదనతో మంత్రి లోకేష్ కు ఎక్స్ వేదికగా ఫిర్యాదు చేశాడు. దీనిపై మంత్రి లోకేష్ వెంటనే స్పందించి దేవస్థానం అధికారులకు సమాచారం ఇచ్చారు. దీనిపై ఈవో బాపిరెడ్డి కూడా స్పందించి సీసీటీవీ పుటేజీ పరిశీలించి మహిళా సెక్యూరిటీ గార్డును విధుల నుంచి తొలగించారు. ప్రసాదం పంపిణీ చేసే మండపం సమీపంలో దేవస్థానం శాశ్వత ఉద్యోగులు, కాంట్రాక్టు సిబ్బంది, అవుట్సోర్సింగ్ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది, హోంగార్డులు అందరూ ఉంటారు. భక్తుడు ప్రశ్నించిన సమయంలో వీరిలో ఎవరో ఒకరు స్పందించి ఉంటే సమస్య అక్కడికక్కడే పరిష్కారం అయ్యేది. మంత్రి లోకేష్ వరకు ఫిర్యాదు వెళ్లి ఉండేది కాదు.

### అక్రమ కర్ణాటక మద్యం తరలిస్తున్న

# వాహనం సీజ్

### బొలెరో వాహనం వదిలి పారిపోయిన ముద్దాయి...

### కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్న పోలీసులు...

**దేవనకొండ జనవరి 30 సూర్య న్యూస్** మండలంలోని కప్పట్రాళ్ల నుండి డి కోటకొండకు ఓ వెళ్లే ఓ బొలెరో వాహనంలో అక్రమ మద్యం తరలిస్తు వెళుతున్న వాహనం అదే



తోవలో పోలీసు పహారా చేస్తున్న పోలీసు వాహనాన్ని చూసి బొలెరో వాహన డ్రైవరు బొలెరో వాహనాన్ని వదిలి అక్కడి నుండి పారిపోయాడు. దీంతో పోలీసులు బొలెరో వాహనం వద్దకు వెళ్లి తనిఖీ చేయగా ఆ వాహనంలో అక్రమ రవాణా చేస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన అక్రమ మద్యం 49 బాక్సులు ఉన్నాయని తెలుసుకొని పోలీసులు ఆ వాహనాన్ని సీజ్ అనంతరం బొలోరో వాహన డ్రైవర్ను పట్టుకోవడానికి ప్రయత్నించగా డ్రైవరు పారిపోయాడని పోలీసులు తెలిపారు. అయితే ఇందులో బొలెరో వాహనము కానిస్టేబుల్ పై దాడికి దిగిందని చెబుతున్న విషయము అవాస్తవమని ఎలాంటి దాడి జరగలేదు పోలీసులు బొలెరో వాహనాన్ని సీజ్ చేసి నిందితుడి కోసం గాలిస్తున్నామని అన్నారు. దీనిపై వాహన విషయాల ద్వారా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి

**తాళ్ళపూడి జనవరి 30 సూర్య న్యూస్ :** తహసిల్దార్ కార్యాలయం తాళ్లపూడి నందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు



లర్పించడం జరిగినది..ఆర్.ఐ రామకృష్ణ పూలమాల వేశారు. ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్ మాట్లాడుతూ అహింస, శాంతి అనే ఆయుధాలతో ఏదైనా సాధించొచ్చు అని నిరూపించిన మహానుభావుడు అని వీరిని నాదురాం గాడ్సే అనే వ్యక్తి జనవరి 30 1948 లో కాల్చి చ%శీ%పడం దురదృష్టకరం అని ఈ రోజును సద్భావన దినోత్సవం గా అహింస దినోత్సవం గా, శాంతి దినంగా మన దేశం లో జరుపుకుంటున్నాము అని అన్నారు.ప్రతీ పౌరుడు శాంతియుత జీవనం సాగించే అహిసా మార్గం లో నడవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో వి.ఆర్. ఓ లు ప్రకాష్, ఇబ్రహీం,విజయ,లీలావతి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ సత్యనారాయణ, వి.ఆర్.ఏ లు సురేష్,శ్రీలక్ష్మి,భాగ్యలక్ష్మి,రమణమ్మ, ఆపరేటర్ చిరంజీవి పాల్గొన్నారు.

### మాకు వచ్చిన అవకాశాన్ని

# సద్వినియోగం పరచనివ్వండి

**హొళగుంద జనవరి 30సూర్య న్యూస్:** మండలంలోని ఇంగళదహాళ్,సులువాయి గ్రామాల పాఠశాలలను స్కూల్ కాంప్లెక్స్ గా తొలగించి వాటి స్థానంలో ఎల్లార్తి జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలకు స్కూల్ కాంప్లెక్స్ గా ఆదేశాలు జారీ చేయటం పాఠశాల అభివృద్ధికి నిదర్శనం అని అలాంటి పాఠశాలను తిరిగి స్కూల్ కాంప్లెక్స్ నుండి తొలగించటం పాఠశాల అభివృద్ధికి ఆటంకం ఏర్పరచటమేనని ఇందుకు అధికారులు పాఠశాలలను పునః పరిశీలించి ఎల్లార్తి ఉన్నత పాఠశాలకు స్కూల్ కాంప్లెక్స్ గా కేటాయించాలని ఎల్లార్తి సర్పంచ్ కురువ చాముండేశ్వరి మరియు యువ నాయకుడు కురువ దర్గన్నలు గురువారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో మండల విద్యాధికారి జగన్నాథంకు తమగ్రామ పాఠశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అదేవిధంగా కొనసాగించి పాఠశాల అభివృద్ధికి తమవంతుగా కృషి చేయాలని వారు సూచించారు. ఇందుకు స్పందించిన ఎంఈఓ జగన్నాథం పాఠశాలలను పునః పరిశీలించి అక్కడి వసతులను ఆరా తీసి జిల్లా అధికారులకు నివేదిక పంపిస్తామని అధికారుల ఆదేశాలతో తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

# ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన చంద్రబాబు పాలించే అర్హత లేదు

### సూపర్ సిక్స్ అంటూ మోసపూరిత హామీలు

### పథకాలు అమలు కాకపోతే కాలర్ పట్టుకోండి అన్న లోకేష్ ఇప్పుడు ఎక్కడ అంటూ ప్రశ్నించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**మంత్రాలయం జనవరి 30 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారమే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి, మోసపూరిత హామీలతో కనికట్టు చేసి, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ది గ్రేట్ మోసగాడు చంద్రబాబుకు పాలించే అర్హత లేదని ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక భీమా నిలయం యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన ప్రసంగాల్లో జగనన్న సంక్షేమ పథకాలు ఇస్తున్నప్పుడు రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని,భవితకు భరోసా బాబు ష్యూరిటి.జాబు గ్యారంటీ అంటూ సూపర్ సిక్స్ మోసపూరిత హామీలు ఇచ్చి, గద్దెనెక్కిన బాబు ఇవాళ సూపర్ సిక్స్ అంటే భయమేస్తుందని, సంపద సృష్టించి,ఆదాయం పెరిగిన తర్వాత సూపర్ సిక్స్ అమలు చేద్దామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. డిప్యూటి సియం పవన్,మంత్రి



లోకేష్ లు ఆవేశపూరిత మాటలతో ప్రజలను రెచ్చగొట్టి,రెడ్ బుక్ అంటూ యువతను పెడదారిన పెట్టారని గుర్తు చేశారు.ప్రభుత్వం ఏర్పడి 9నెలల్లో కేవలం ఫించన్ల కోసమే దాదాపు 1.19 లక్షల కోట్లు అప్పులు తీసుకురావడం జరిగిందని,పెన్షన్ పెంపు అంటూనే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అంటూ ఇంటింటా తిరిగి పెన్షన్ తొలగించడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని,జగనన్న ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను తన మనుషులకు అమ్ముకోవడమే సంపద సృష్టా అని ఎద్దేవా చేశారు.డబ్బులకు పదవులను అమ్ముకోవడం ఈ కూటమి ప్రభుత్వానికి మాత్రమే చెల్లుబాటు అవుతుందని, సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని,కరెంట్ చార్జీల పెంపు,ఆరోగ్య శ్రీ ని ప్రైవేటుపరం చేయడం ద్వారా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆర్.పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యదర్శి పి మురళీ మోహన్ రెడ్డి,మంత్రాలయం మండల అధ్యక్షులు బీమా రెడ్డి, నియోజకవర్గ రైతు,ఐటీ,సోషల్ మీడియా,విద్యార్థి విభాగాల అధ్యక్షులు యల్లప్ప,హనుమంత రెడ్డి,గౌతమ్,మెహబూబ్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపార లావాదేవిలే లేవు

# వ్యాపారాలు జరిగేదేలా..?

### దుకాణాలకు భద్రత కల్పించాలి పంచాయతీ కార్యదర్శికి వ్యాపారుల విన్నతి

**ఆలూరు రూరల్ జనవరి 30 సూర్య న్యూస్** ఆలూరు పట్టణంలోని సంత మార్కెట్ లో ఉన్న షాప్స్ కు 30 శాతం అద్దె తగ్గించాలని కోరుతూ గురువారం ఆలూరు గ్రామ పంచాయతీ



ఈఓ ప్రభాకర్ రావ్ ను కలసి వ్యాపారులు వినతిపత్రం అందించారు. షాప్స్ ఉన్న చోట వ్యాపార లావాదేవీలు లేవని దీంతో అక్కడ షాప్స్ ప్రారంభించుకున్న వ్యాపారాలు జరగడం కష్టం అన్నారు.బస్టాండ్ లో ఉన్న కూరగాయలు, పండ్లు,పూల వ్యాపారాలు,చికెన్, మట న్ దుకాణాలు కూడా సంత మార్కెట్ లోకి తరలిస్తే వ్యాపారాలు జరుగుతాయన్నారు..అందుకే అద్దె ను తగ్గించాలని కోరారు.అలాగే కాంప్లెక్స్ కు భద్రత కల్పించే విధంగా గేట్లు వేయాలన్నారు...ఉన్నత అధికార్ల దృష్టికి సమస్యను తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమం లో బీజేపీ నాయకులు రవీంద్ర రావ్,వ్యాపారులు భీమా,మహేంద్ర,ఖాదర్, మీరా,గౌడ్, పాల్గొన్నారు.

### కోరుకొండ కార్యాలయంలో


# ప్రజల నుండి అర్జీలు స్వీకరణ

### ప్రజలు ఇచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించి న్యాయం చేస్తా

### శాసన సభ్యులు బత్తుల బలరాం

**తూర్పుగోదావరి జనవరి 30 సూర్య న్యూస్** జనసేన పార్టీ కార్యాలయంలో నేడు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఉదయం 11 గంటల





నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది.మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన జనసైనికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే బలరామకృష్ణ దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామాల్లోని పరిస్థితులను ఎమ్మెల్యే దృష్టిలో పెట్టడంతో కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబందిత శాఖల అధికారులకు బదలాయించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వంట మనిషి మృతి



**దేవనకొండ జనవరి 30 సూర్య న్యూస్** మండలంలోని గ్రామానికి చెందిన కుసూరు తిక్కన్న (60) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. మండలంలోని గుండ్లకొండ గ్రామంలో జరిగే ఓ వేడుకలో వంట పనులు నిర్వహిస్తుండగా ఛాతిలో నొప్పి అంటూ గుండెను పట్టుకొని అక్కడే కుప్పకూలాడు. స్థానికులు హుటాహుటిన ఆయనను ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారని స్థానికులు తెలిపారు.

### ఉద్యోగం కోసమే అరికెర ఫీల్డ్ అసిస్టెంట్

# హత్యాపన్నాగం

### చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు - డీఎస్పీ వెంకటరామయ్య

**ఆలూరు రూరల్ జనవరి 30 సూర్య న్యూస్** మండలంలోని అరికేరా గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ కురువ అంగడి ఈరన్న హత్య రాజకీయ కోణంలోనే జరిగిందని ఫీల్డ్ అసిస్టెంట్



ఉద్యోగం కోసమే ఈ హత్య జరిగిందని ఇది నగ్నసత్యమని డి.ఎస్.పి వెంకట్రామయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ఆలూరు సిఐ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ అంగడి ఈరన్న హత్య ఓ చిన్న ఉద్యోగం కోసమే నిండు ప్రాణాలు బలిగున్నాయని హత్య కాపాడిన కురువ ఈరణ్ణ భార్య నాగలక్ష్మి అనుమానంగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివిధ కోణాలలో చాకచక్యంగా వ్యవహరించి నిజానిజాలు రాబట్టుకున్నామని డిఎస్పి వెంకట్రామయ్య అన్నారు. ఇందులో భాగంగానే అనుమానిత నిందితులైన దబ్బల గాదిలింగ, మంగలి గోపి, బొగ్గుల ఈరన్న, గోవర్ధన్, రామదాసు, తదితరులను పోలీసులు జరిపిన విచారణలో నిజానిజాలు వెల్లడయ్యాయని, వాటిని కూలంకశంగా పరిశీలించి నిందితులను కస్టడీలోకి తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఇంటరాగేషన్ విచారణలో సీఐ చలపతి ఆస్పరి ఆలూరు హాలహర్వి తదితర మండలాల ఎస్సైలు ఎంతో బాధ్యతతో ఈ కేసును చేదించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. నిందితులను రిమాండ్కు పంపి విచారణ చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలూరు సిఐ , ఆలూరు ఎస్సై సునీల్ కుమార్, హాలహర్వి ఎస్ఐ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### బల్లిపాడు లో శ్రీ సాయిరామ స్వామి వారి

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

**తాళ్ళపూడి జనవరి 29 సూర్య న్యూస్ :** మండలంలోని బల్లిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సాయిరామ వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ది 5/2/2025 నుండి




7/2/2025 వరకు జరుగును ఈ సందర్భముగా స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ ఏకాదశి అనగా ది 7/2/2025 శుక్రుడు ఉదయం 11 గంటల 26 నిమిషాలకు శ్రీ గణపతి ప్రయుక్త దత్తాత్రేయ సహిత సద్గురు శ్రీ సాయిరామ వారి యంత్ర,శిఖర, కూర్మ మరియు పరివార దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగును మరియు అన్నదాన కార్యక్రమము 7/2/2025 న మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జరుగును కనుక బల్లిపాడు చుట్టుప్రక్కల గ్రామ భక్తులు వినియోగించుకుని అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించి శ్రీ సద్గురు సాయిబాబా వారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ సాయిబాబా భజన సంఘం మరియు బల్లిపాడు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వాస్తవం

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్ :** జిల్లాలోని జగ్గయ్యపేట పట్టణంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న స్మైలీ హాస్పిటల్ వారు అంతు చిక్కని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు.జగ్గయ్యపేట మండలం తక్కెలపాడు గ్రామం నుండి కడుపునొప్పితో ఓ బాధితురాలు హాస్పిటల్ కు వచ్చింది.మూడు నెలలు మందులు వాడమని చెప్పిన స్మైలీ హాస్పిటల్ డాక్టర్లు మూడు నెలల తర్వాత అదే డాక్టర్ ఇది తగ్గేలా లేదు అడ్మిట్ అవమని చెప్పి గర్భసంచి తీసేయాలి అంటూ హాస్పటల్లో జాయిన్ చేయించారు.జనవరి 6వ తారీఖున బాధితురాలు అడ్మిట్ అయింది.బాధితురాలికి స్కాన్ చేయించి కడుపు నొప్పి కోసం వస్తే 25 వేల రూపాయల బేరం మాట్లాడుకుని ఆపరేషన్ చేసి గర్భసంచి తీసేసారు. 5 రోజులకు ఇంటికి పంపించారు.7 రోజుల తర్వాత మళ్లీ నొప్పి వస్తే మళ్లీ బాధితురాలు స్మైలీ హాస్పిటల్ కి వెళ్ళగా హాస్పిటల్ యాజమాన్యం వారు మాట్లాడి ఆపరేషన్ తర్వాత వేసిన కుట్లలో రెండు కుట్లు లూజుగా ఉన్నాయి.చీము రక్తము వస్తుందని డాక్టర్లు తెలిపారు.




రెండవసారి హాస్పటల్లో అడ్మిట్ అవ్వాలి అంటూ 17వ తారీకున మత్తు డాక్టర్ ను పిలిపించి మరల డబ్బులు తీసుకుని రెండవసారి ఆపరేషన్ చేశారు.రెండవసారి కూడా ఆపరేషన్ వికటించడంతో విజయవాడ వెళ్ళమని అక్కడ ఇంకా మెరుగైన వైద్యం అందుతుందని సూచించారు.మా అంబులెన్స్ లేక హాస్పిటల్ కు సంబంధించిన వ్యాన్ లోనే తీసుకువెళ్తాం అంటూ చెప్పినట్లుగా బాధితురాలి నుండి సమాచారం. బాధితురాలి కుటుంబ సభ్యులు మేము విజయవాడ వెళ్ళము అని వాదించగా మీ ఇష్టం వచ్చింది మీరు చేసుకోండని స్మైలీ హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా చెప్పింది.ఆపరేషన్ దీనికి కారణమని బాధిత కుటుంబ సభ్యులు వాపోతున్నారు. తమకు తగిన న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.అలాగే తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన మరో బాధితురాలు కూడా ఉందని ఆ బాధితురాలికి కూడా ఈ విధంగానే ఆపరేషన్ వికరించిందని సమాచారం.

సూర్య
శుక్రవారం 31 జనవరి, 2025

# భరతమాత తలరాత మార్చిన విధాత

**మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

**పల్లిపాడు గాంధీ ఆశ్రమాన్ని దక్షిణ భారత సబర్మతిగా మారుస్తాం**

**నాటి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నేటి తరానికి ఆదర్శం కావాలి- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**ఇందుకూరి పేట జనవరి 30 సూర్య న్యూస్** సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన పూజ్య బాపూజీ





శాంతి మార్గం నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలోని బాపూజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. గాంధీ ఆశ్రమంలో విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు సభికులను అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ అడుగడుగునా పూజ్య బాపూజీ జ్ఞాపకాలతో ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో పులకించిన పల్లిపాడు గాంధీ ఆశ్రమానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సర్వజన హితమే నా మతమని చాటి చెప్పిన మహాత్మా గాంధీ మహోన్నత మానవతావాది అని కొనియాడారు. భారతదేశానికి జాతిపిత అయ్యారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో ఎందరో స్వాతంత్ర్య పోరాట యోధులకు స్వరాజ్య స్ఫూర్తిని రగిల్చిన పల్లిపాడు గాంధీ ఆశ్రమాన్ని మరో సబర్మతి ఆశ్రమంగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పల్లిపాడు గ్రామాన్ని దత్తత తీసుకొని తన ఎంపి నిధులతో రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. మహాత్ముడి స్వహస్తాలతో ప్రారంభమైన గాంధీ ఆశ్రమ ఘన చరిత్ర భావి తరాలకు తెలిపేలా పల్లిపాడును మరో సబర్మతిగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేగా తాను ఎంపి గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారాని తెలిపారు. కుల, మత అసమానతలు లేని సమాజం కోసం కలలు కన్న మహాత్మ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి,గాంధీ ఆశ్రమ కన్వీనర్ కల్పనమ్మ, గునపాటి ప్రసాద్ రెడ్డి, రెడ్ క్రాస్ డైరెక్టర్ యాలమూరి రంగయ్య నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి టిడిపి తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలకు అందించే వైద్య సేవల్లో
# నిర్లక్ష్యం వద్దు

**మీకు ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురండి**

**ప్రభుత్వం వైద్యం కోసం ఎంతో ఖర్చు చేస్తోంది**

**పీ.హెచ్.సీ వైద్యులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**


**శ్రీ సత్యసాయి బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా పని చేయాలని



వైద్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, కురుగుంట, రాప్తాడు, కనగానపల్లి, నాగసముద్రం గేట్, రామగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ఎమ్మెల్యే సునీత సమావేశం నిర్వహించారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మీ ఆసుపత్రుల పరిధిలో రోజు ఎంత మంది ప్రజలు వైద్యం కోసం వస్తున్నారు. ఎంత మంది వైద్యులు, సిబ్బంది ఉన్నారన్నది ఆరా తీశారు. ఉదయం నుంచి ఎప్పటి వరకు అందుబాటులో ఉంటారు.. రాత్రి వేళల్లో పరిస్థితి ఏంటన్నది తెలుసుకున్నారు. అదే సమయంలో వైద్యులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రుల్లో అవసరమైన వాటర్ ప్లాంట్స్, షెడ్స్, ల్యాబ్, బెడ్స్, మంచాలు, కంప్యూటర్స్, ప్రింటర్స్, మూడు సీట్ల కుర్చీలు, ఫర్నిచర్, తదితర అవసరాలను గుర్తించాలన్నారు. వీటిపై అన్ని వివరాలు అందిస్తే వాటిని సమకూరుస్తామన్నారు. ప్రజల పట్ల మీరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో చిన్న వాటికి కూడా అనంతపురం వెళ్లాలని సూచించవద్దని..ఏదైనా ప్రమాదం అనిపిస్తేనే పెద్దాసుపత్రికి రెఫర్ చేయాలన్నారు. సీజనల్ గా వచ్చే వ్యాధుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్యులు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## బిక్కవోలు లో ఘనంగా
# గాంధీ వర్ధంతి వేడుకలు

**బిక్కవోలు జనవరి 30 సూర్య న్యూస్:** మండలం లో బిక్కవోలు పార్కు దగ్గర ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్ రెడ్డి వాసు, చిట్టిబాబు చౌదరి, గొర్రెల త్రిమూర్తులు, లింగాల ట్యాంకు రైతు సంఘం నాయకుడు తాళ్లపూడి హరి, యూత్ నాయకులు గున్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంటలామ్మ అమ్మవారి అన్న సమారాధనకు
# 1,25,000 రూపాయలు విరాళం

**ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన ధ్యేయం ...రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి జనవరి 30 సూర్య న్యూస్** ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన ధ్యేయమని, అందుకోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. కోరుకొండ గ్రామంలోని శ్రీగంటాలమ్మ అమ్మవారి ఆలయంలో వద్ద గురువారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలిత ఆయనకు హారతులు పట్టి, పూలమాలలు, బాణసంచ కాల్పులతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. శ్రీగంటలామ్మ అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు మొదట 25,000 వేలు రూపాయలు విరాళం ఇచ్చారు. గురువారం మరో 1,00,000 ( లక్ష రూపాయలు) విరాళం ఇచ్చారు. మొత్తం 1,25,000 (లక్ష ఇరవై ఐదు వేలు)



రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం అన్న సమాధాన కార్యక్రమం పాల్గొని, భక్తులకు వడ్డించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్



వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, బత్తుల నానాజీ, ఉంగరాల ఆదివిష్ణు, మణిరత్నం, పద్దరాజు, ఆలయ కమిటీ సభ్యులు యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికల సంరక్షణకు పాటుపడాలి

**సిడిపిఓ గజలక్ష్మి**

**ఆత్రేయపురం జనవరి 30 సూర్య న్యూస్** కిషోర బాలికలకు సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం చేకూరే విధంగా గ్రామ స్థాయి కమిటీ సభ్యులు కృషి చేయాలని ఐసిడిఎస్ కొత్తపేట



సి.డి.పి.ఓ ఏ.గజలక్ష్మి అన్నారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో సీడీపీవో గజలక్ష్మి అధ్యక్షతన కిషోరి వికాసం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో వెంకట రామన్,తహసీల్దార్ పి. రాజేశ్వర రావు,ఎంఈవో వరప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ గ్రామ స్థాయి కమిటీలకు శిక్షణ ఇచ్చారు. 11 నుండి 18 ఏళ్ళ లోపు బాల బాలికలకు, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నైపుణ్య ఉపాది, ఆత్మరక్షణ, లింగ వివక్షత, వ్యక్తిగత ఋతు శ్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుంచి రక్షణ, బాల్య వివాహాలు అరికట్టడం, మానవ అక్రమ రవాణా నిర్మూలన తదితర అంశాలపై 17 గ్రామాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ గజలక్ష్మి మాట్లాడుతూ గ్రామ స్థాయి కమిటీలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలు, జి.ఎం.ఎస్.కేలు సభ్యులుగా ఉంటారన్నారు. ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కిషోర బాలికలకు గ్రామ స్థాయి కమిటీల ద్వారా పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం పి.హెచ్.సి వైద్యాధికారులు, రిసోర్స్ పర్సన్ టి.గంగావతి, పి.శేషారత్నం , ఎస్.రాజారావు, వి.ఎస్.ఆర్.లక్ష్మి, కె.ఎస్. కృష్ణకాంత్, వై.హిమశ్రీ, జి.నాగ సత్యవేణి,కుమారి,పద్మావతి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊర చెరువు పార్కులో మొక్కలు ధ్వంసం

**చర్యలకోసం కమీసనర్ కు జనసేన వినతి పత్రం**

**జగ్గయ్యపేట జనవరి30 సూర్య న్యూస్** పట్టణంలోని చెరువు బజార్ లోని ఊర చెరువు పార్క్ లో వాకింగ్ ట్రాక్ వెంట వుండే సుమారు 40 మొక్కలను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. ఈ విషయం తెలుసు కున్న జనసేన నాయకులు పార్క్ లోని ధ్వంసమైన మొక్కలను పరిశీలించిన అనంతరం పట్టణ మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్



రావుకు వినతి పత్రం అందజేశారు. ధ్వంసానికి కారకులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని,నరికి వేసిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు ఏర్పాటు చేయాలని, పార్క్ కు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, కాశీ కిషోర్, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, జనసేన నాయకులు కోసూరి ప్రహ్లాద్, ఆవాల భవానీ ప్రసాద్, బజారు సాయి, కాకర్ల లక్ష్మీ నారాయణ, మేడూరి వెంకటాద్రి (బబ్లూ), పోలంపల్లి బాలకోటి, అరవింద్, మాడుగుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జీతం పెడతామని...
# తెల్ల కాగితంపై సంతకం..!

**వార్డెన్ లంచం ఇవ్వాలని ఒత్తిడి..! ... నా ఉద్యోగాని తీసేసేందుకు కుట్ర...!**

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితురాలు..!**

**కర్నూలు జనవరి 30 సూర్య న్యూస్** జీతం పెట్టాలి తెల్ల పేపర్ పైన సంతకం చెయ్యి అని ఆలూరు ఏపీ మోడల్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ సుధారాణి చౌకిధర్ ఉద్యోగి లక్ష్మీదేవి తో సంతకం చేయించుకుని ఉద్యోగం తీసివేసేం దుకు కుట్ర పడుతుందని చౌకీదర్ ఉద్యోగి లక్ష్మీదేవి గురువారం విలేకరులతో ఆరోపించింది. ఆలూరు కేజీబివి టైప్ ఫోర్ - బాలికల హాస్టల్ (ఏపి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ )నందు చౌకీదర్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న నన్ను అడిగిన డబ్బు ఇవ్వనందుకు పోస్ట్ నుండి నా ఉద్యోగాని తీసేసేందుకు ప్రిన్సిపల్ రాఘవ రావు, గర్ల్స్ హాస్టల్



వార్డెన్ సుధారాణి కుట్ర పన్నుతున్నారని బాధితురాలు ఆలూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. గురువారం ఆమే విలేకరులతో మాట్లాడుతూ ఆర్సి. నెం. 1480/ఏ3/కెజిబివి 2024 న రిక్రూటిమెంట్ జరిగిందని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ నందు చౌకిదర్ గా 18.11.2024న కర్నూలు డిఈఓ ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. 23.11.2024 న పోస్ట్ లో చేరి 23.12.2024వరకు పని చేయాగ ప్రిన్సిపల్, వార్డెన్ కలసి హాస్టల్ తో పాటు తమ ఇళ్లలో పనిచేయాలని తెలిపారు. హాస్టలో మాత్రమే పనిచేస్తానని తెలిపానన్నారు. 23న నన్ను ప్రిన్సిపల్, వార్డెన్ పిలిపించి నీకు జీతం కొరకు బిల్లు పెట్టాలి సంతకం చేయమని తెల్ల పేపర్ పై సంతకం చేయించుకొని నాకు తెలియకుండా కర్నూలు డిఈఓ కు రాజీనామా చేసినట్లు పంపించారన్నారు. నాకు తెలిసిన వెంటనే అడగగా నీ జీతంలో సగం మాకు ఇవ్వాలని లేకపోతే 3లక్షలు ప్రిన్సిపల్ కు, రెండు లక్షలు వార్డెన్ కు ఇవ్వాలని కోరారు. నేను నా భర్త ప్రిన్సిపల్ కాళ్లు పట్టుకొని అడగగా సరే చూదాము అని చెప్పి చివరికి నిన్ను తొలగించారని చెప్పడం జరిగిందన్నారు. నన్ను నమ్మించి తెల్ల పేపర్ పై సంతకం చేయించుకొని, డబ్బులు డిమాండ్ చేసి నా ఉద్యోగాని తొలగించేందుకు కుట్ర చేసిన ప్రిన్సిపల్ రాఘవరావు, వార్డెన్ సుధారాణి పై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలనీ ఆలూరు పోలీసులను కోరినట్లు తెలిపింది.

## ఆవుల వారి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న
# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం జనవరి 30 సూర్య న్యూస్** మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆవుల రవి,సునీత దంపతుల కుమార్తె సోనీ ప్రియా,



సాయికుమార్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధువు వరులను ఆశీర్వదించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, గాదెకేశవరెడ్డి, బేతం రామకృష్ణ, భద్రారెడ్డి, తూము పెదరాగవులు, సామకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో రహదారి భద్రత మాసోత్సవాలు ఉత్సవాలు

**హెల్మెట్ అవగాహన ర్యాలీ మరియు మానవహారం**

**జిల్లా పోలీస్ , జిల్లా రవాణా శాఖ సంయుక్తంగా మహిళా అధికారులు, సిబ్బందితో హెల్మెట్ ధరించడం భారం కాదు, అది మనందరి బాధ్యత**

**అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎం మురళీకృష్ణ , డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఆర్. సురేష్**

**రాజమహేంద్రవరం (సిటీ ) జనవరి 30 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు మరియు జిల్లా రవాణా శాఖ సంయుక్తంగా సుమారు 200



మంది జిల్లా మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లా రవాణా శాఖ మహిళా అధికారులు, సిబ్బంది, మహిళా రక్షక్ టీంలు, డబ్ల్యూ ఎం ఎస్ కే, జి.ఎం.ఎస్.కే లతో అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ మరియు డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఆర్. సురేష్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జె.ఎన్. రోడ్, రామాలయం సెంటర్, ముగ్గు పేట సెంటర్, ఆజాద్ చౌక్, దేవి చౌక్, కంబాలచెరువు మీదగా చిరంజీవి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం చిరంజీవి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించినారు. హైటెక్



బస్టాండ్, వై జంక్షన్, సెంట్రల్ జైల్ రోడ్డు, లాలాచెరువు మీదగా జిల్లా పోలీస్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నడిచింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం భారం కాదని, అది మనందరి బాధ్యత అని అన్నారు. బండి నడిపే వారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి వారి గమ్య స్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. ఈ అవగాహన



ర్యాలీ, మానవహారం కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ( అడ్మిన్), డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ డి.ఎస్.పి( ఎస్ బి) బి. రామకృష్ణ ఇన్స్పెక్టర్ (ఎస్ బి) శ్రీ ఏ. శ్రీనివాసరావు గారు, ఇన్స్పెక్టర్ ట్రాఫిక్-1 నబి,ఇన్స్పెక్టర్ ట్రాఫిక్-2 సిహెచ్. సూరిబాబు ఇన్స్పెక్టర్( మహిళా పిఎస్) కే. మంగాదేవి, ఇతర ఆర్టీవో అధికారులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మహాత్ముని అడుగుజాడలలో నడవాలి

: రాయలసీమ శకుంతల

**కర్నూలు జనవరి 30సూర్య న్యూస్** ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ గారి అడుగుజాడలలో నడవాలని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు,



జాతీయ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ex ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాయలసీమ శకుంతల అభిప్రాయ పడ్డారు. మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా గురువారం అశోక్ నగర్ లోని నిరాశ్రయా వసతి గృహం లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శకుంతల ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ గారు అహింసావాది అని శాంతి, సహనం, ఓర్పు గలవారని బ్రిటీష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారని అలాంటి మహనీయుల త్యాగాలను భారతజాతి ఎన్నటికీ మరువలేదన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ మేనేజర్ గోరంట్లలతాశ్రీ , నిరాశ్రయ మహిళలు పాల్గొన్నారు.

## రాజమల్లు రత్నమ్మ మృతికి రెడ్యం సోదరుల సంతాపం

**ప్రొద్దుటూరు జనవరి 30 సూర్య న్యూస్** స్థానిక వైఎస్సార్ సిపీ మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తల్లి రాచమల్లు రత్నమ్మ (82) అందరికీ తలలో నాలుకలా,



అందరినీ ఆప్యాయంగా పలకరించడమే కాక, ఆకలిగొన్న వారందరికీ అన్నం పెట్టే మనసున్న మహనీయురాలు మృతి చెందడం బాధాకరమని వైఎస్సార్ సిపీ నేత, ఏపీయస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైఎస్సార్ సిపీ నేత,కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, సోమాపురం సర్పంచ్ యర్రగుడి శ్రీనివాసుల రెడ్డి లు కొనియాడారు.



గురువారం రాచమల్లు రత్నమ్మ హైదరాబాదులో మృతి చెందారు. ప్రొద్దుటూరు లోని వారి స్వగృహంలో మాజీ శాసనసభ్యులు రాచమల్లు ప్రసాద్ రెడ్డి ని రెడ్యం సోదరులు పరామర్శించి సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. తల్లి మరణం పై జరిగిన విషయాలను ప్రసాద్ రెడ్డి ద్వారా అడిగి తెలుసుకున్నారు. రాజమల్లు కుటుంబానికి కలయుగ దైవం శ్రీ వెంకటేశ్వరుడు ధైర్యాన్ని,మనో నిబ్బరాన్ని ఇవ్వాలని రెడ్యం సోదరులు ప్రార్థించారు.

### నేడు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ ను

## జయప్రదం చేయండి


**హిందూపురం జనవరి 30సూర్య న్యూస్** నేడు జిల్లా వ్యాప్తంగా ఎస్ ఫ్ ఐ, ఏ ఐ ఎస్ ఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో లో ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు బంద్ విజయవంతం



చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘము నాయకులు బాబావలి, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతు అనంతపురం సోమలదొడ్డి దగ్గర ఉన్న నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టీ,చరణ్ మూడవ అంతస్తు నుంచి దూకి మరణించడం జరిగింది. మరణం పై సమగ్రమైన విచారణ చేయాలని నారాయణ కళాశాల సీజ్ చేయాలని మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని విద్యార్థులపై నారాయణ కళాశాలలో ఫీజులు వేధింపులు ఆపాలని గత వారం రోజుల నుంచి అనేక రూపాలలో పోరాటాలు జరుగుతున్న పోలీస్, విద్యాశాఖ అధికారులు నారాయణ కళాశాల సీజ్ కేసు నమోదు చేయడం లేదు. దీనిని నిరసిస్తూ నేడు శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్/ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ ప్రకటించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,విద్యార్థి సంఘాల నాయకులు చంద్రశేఖర్, నరసింహమూర్తి, హసేన్,మంజునాథ్, హుస్సేన్, నరేష్,ఆఫ్రిద్, రాజు, తెలిపారు.

## 77వ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**కాకినాడ బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్** మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో ప్రత్యేక కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. కమలాకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవిత చరిత్ర వారి సిద్ధాంతాలు భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర గురించి విశదంగా వివరించారు. గాంధీ అహింసా మార్గం, సత్యాగ్రహ పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని ఆమె పేర్కొన్నారు. బ్రిటీష్ పాలనలో గాంధీజీ నాయకత్వం వహించిన కీలక ఉద్యమాలు, ముఖ్యంగా చంపారన్ సత్యాగ్రహం, ఖిలాఫత్ ఉద్యమం, దండి యాత్రలు భారత స్వాతంత్ర్యానికి బలమైన పునాది వేసిన మహా యోధుడు అని వివరించారు. నేటి యువత గాంధీజీ ఆశయాలను అవలంబించి సమాజ సేవలో పాల్గొనాలని సత్యం, అహింస మార్గంలో నడుస్తూ దేశ సమగ్రతకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. గాంధీజీ బోధనలు నేటికీ సమకాలీనమని ప్రతి భారతీయుడు ఆయన సిద్ధాంతాలను అవలంబిస్తే దేశ ప్రగతికి దోహదం అవుతుందని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.

# సులువాయి పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్‌గా కొనసాగించాలి

### మండల సర్వసభ్య సమావేశంలో గ్రామస్తుల వినతి

**హొళగుంద జనవరి 30 సూర్య న్యూస్:** మండలంలోని సులువాయి గ్రామంలో ఉన్న పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ గా కొనసాగించాలని గ్రామస్తులు మరియు తెదేపా నాయకులు సులువాయి రాఘవేంద్ర చౌదరి, పకీరప్ప తదితరులు గురువారం స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్ బి, జెడ్పి టి సి కురువ బొజ్జమ్మ, అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో విజయ లలిత మరియు విద్యాశాఖ అధికారి జగన్నాథమ్మకు పాఠశాల యొక్క సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సులువాయి గ్రామంలోని పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు మరియు ఎస్ఎంసి సభ్యులకు సైతం తెలియకుండా ఉన్న స్కూల్ కాంప్లెక్స్ ను ఉన్న పళంగా తొలగించి ఎల్లార్తికి మార్పు చేశారని అయితే సుళువాయి ప్రాథమిక పాఠశాలలో అన్ని వసతులు ఉన్నా కూడా ఇలా ఎవరికీ తెలియకుండా మార్పు చేయటం పట్ల అటు ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు సైతం అధికారుల తీరుపై మండి పడుతున్నారన్నారు. కావున





ఇప్పటికైనా సదరు అధికారులు సులువాయి పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ గా కొనసాగించాలని కోరుతూ వారు డిమాండ్ చేశారు. ఇంగళదహాళ్ జిపఉ పాఠశాలకు స్కూల్ కాంప్లెక్స్ గా కొనసాగించాలి మండలంలోని ఇంగళదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సైతం స్కూల్ కాంప్లెక్స్ గా అలాగే కొనసాగించాలని ఎండి హళ్లి గ్రామ సర్పంచ్ సుధాకర్, ఇంగళదహాళ్ సర్పంచ్, పెద్దకోనే సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, ఇంగలదహాళ్ ఎంపిటిసి మల్లికార్జున తదితరులు అదే సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ జగన్నాథంకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంగళదహాళ్ హైస్కూల్ నందు విశాలమైన తరగతి గదిలు,ఆట స్థలం,పాఠశాలలో ఉపాధ్యాయులు ఇతర వసతులు కూడా ఉన్నాయని అందుకే స్కూల్ కాంప్లెక్స్ గా తిరిగి ప్రభుత్వం జిల్లా అధికారులు పునరాలోచించి స్కూల్ కాంప్లెక్స్ గా ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

### రైల్వే కోడూరు కోడూరు ప్రభుత్వ వైద్యశాలలో

## ఇన్సులిన్ కొరత

**అన్ని సేవలు అందుతున్నాయంటూ పలువురి ప్రశంసలు**

**నిత్యజీవితంలో స్నేహితుడిగా మారిన చక్కెర వ్యాధికి మందుల కొరత**

**రైల్వే కోడూరు జనవరి 30 సూర్య న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓవైపు ఆరోగ్య సేవలు మెరుగైన వైద్య






సేవలు అందిస్తున్నామంటూ వైద్యాధికారులు చెబుతున్నప్పటికీ మన నిత్యజీవితంలో ఒక స్నేహితుడుగా భాగమైన చక్కర వ్యాధికి మాత్రం మందుల కొరత ఏర్పడి రైల్వే కోడూరు సామాజిక ఆరోగ్య కేంద్రం కేరాఫ్ అడ్రస్ గా మారి పేద రోగులకు నిరాశ ఎదురవుతున్న సంఘటన ఎన్నో చూస్తున్నాం. వివరాల్లోకెళితే గత ప్రభుత్వంలో రైల్వే కోడూరు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసుపత్రి భవనాన్ని ఎట్టకేలకు కొన్ని సందిగ్ధ ఘటనల మధ్య ప్రారంభమైతే అయింది. కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఒక స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్నారు అయితే చంద్రుడికి మచ్చలాగా మన రైల్వే కోడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చక్కెర వ్యాధి రోగులకు మందులు లేకపోవడం శోచనీయంగా మారడం విస్మయానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై దృష్టి సారించి పేద రోగులపై దృష్టి సారించి ఎంతో ఖరీదైన మందులను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని రైల్వే కోడూరు ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## కాపు కమ్యూనిటీకీ సభ భవనం కోసం స్థలాన్ని కేటాయించండి

**తెదేపా మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర ... తెదేపా ఇంచార్జ్ బిటెక్ రవికి వినతిపత్రం**

**వేంపల్లె జనవరి 30 సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలో అతిపెద్ద మండల కేంద్రమైన వేంపల్లె పట్టణంలోనీ కాపు కమ్యూనిటీకీ సంబంధించిన సభ భవనం కోసం ప్రభుత్వ స్థలాన్ని



కేటాయించాలని తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర కోరారు ఆ మేరకు గురువారం పులివెందుల నియోజవర్గ ఇంచార్జ్ బిటెక్ రవికి వినతిపత్రం సమర్పించారు,గత వైకాపా ప్రభుత్వంలో కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాలు కోసం స్థల కేటాయింపుతో పాటు భవనాన్ని కూడా నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి, తీరా మోసం చేశారని మండిపడ్డారు, గత ప్రభుత్వం కాపులను మభ్యపెట్టి పబ్బం గడుపుకుందని ధ్వజమెత్తారు తమ కూటమి ప్రభుత్వంలో అండగా నిలబడి కాపు సామాజిక వర్గానికి స్థల కేటాయింపు చేయాలని బిటెక్ రవిని వీరభద్ర విన్నవించారు, దీంతో స్పందించిన ఆయన తప్పకుండా స్థలాన్ని కేటాయింపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం ఉపాధ్యక్షులు యడాల రామచంద్ర, ఎద్దుల రామచంద్ర, నాయకులు వేమాకుమార్, కంతూరి వెంకటేష్, యడాల జగదీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బారా-బెత్తెడు పార్టీ తయారు కావడం శోచనీయం

**వైకాపా టీడీపీ దొందూ దొందే :సాకే శైలజనాథ్, తులసిరెడ్డి**


**వేంపల్లె జనవరి 30 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ బారా-బెత్తెడు పార్టీగా తయారు కావడం శోచనీయమని ఏపిసిసి మాజీ అధ్యక్షుడు సాకే శైలజనాథ్, ఏపిసిసి ముఖ్య అధికార



ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు గత జగన్ ప్రభుత్వం ప్రజలకు వైకుంఠం చూపిస్తే, ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం కైలాసం చూపిస్తోందని ఎద్దేవా చేశారు. వైకాపా, టీడీపీలు ఎప్పటికీ దొందూ దొందే అని మండిపడ్డారు వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, మద్య, జూద, డ్రగ్స్, గంజాయి ఆంధ్రప్రదేశ్ గా తయారు చేసి వెళ్లిపోయిందని, టిడిపి కూటమి ప్రభుత్వం అంతకంటే అధ్వానంగా తయారైందన్నారు నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు యాభై ఏళ్లకే పెన్షన్ తదితర సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామన్నారు అలాగే అదనపు పన్నులు, ఛార్జీల భారం మోపమని, అధికంగా అప్పులు చేయమని టిడిపి కూటమి పార్టీలు ఎన్నికల ముందు బారెడు హామీలు ప్రకటించాయని తెలిపారు అయితే అధికారంలోకి వచ్చాక బెత్తెడు హామీలు కూడా అమలు చేయలేదని విమర్శించారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారి పోయింది, గాడిలో పెట్టేందుకు కొంత సమయం పడుతుంది, అంతవరకు సంక్షేమ పథకాలు అమలు చేయలేమని, ప్రజలపై పన్నుల భారం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు చావు కబురు చల్లగా చెప్పడం దురదృష్టకరం అన్నారు ఇది ఖచ్చితంగా నమ్మక ద్రోహమే అంటూ వారు మండిపడ్డారు హామీలు అమలు చేయడమా లేక దిగిపోవడమా తేల్చుకోవాలని సవాల్ విసిరారు ఈ సమావేశంలో పులివెందుల సమన్వయకర్త దృవకుమార్ రెడ్డి, అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, తిరుపాల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, వేమయ్య, నాగరాజు, వెంకటేష్, రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్సు ప్రారంభం

**జగ్గయ్యపేట జనవరి30 సూర్య న్యూస్** మండలంలోని ముక్త్యాల గ్రామంలో కో హాన్స్ లైఫ్ సైన్సెస్ వారి సహకారంతో సీఎస్సార్ నిధుల ద్వారా ముక్త్యాల గ్రామ ప్రజల అవసరం



నిమిత్తం ఏర్పాటుచేసిన అంబులెన్సును కో హెన్స్ ప్రతినిధులతో కలిసి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సేవలకు అత్యవసర వాహన సేవలు అవసరమన్నారు. ప్రజలందరూ 108 సేవలు వినియోగించుకో వాలన్నారు. గ్రామానికి అంబులెన్స్ ను ఏర్పాటుచేసిన కో హాన్స్ ఫార్మా కంపెనీ వారిని చిన్నబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్ మురళీధర్, సీనియర్ జనరల్ హెచ్ ఆర్ మేనేజర్ వెంకట్రావు, గ్రామ సర్పంచ్ షేక్ అస్మతూన్ మరియు గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ పిటిషన్లపై విచారణ చేపట్టిన దేవాదాయ శాఖ

### 2017 జీవో ప్రకారం ఆ భూములు దేవాదాయ శాఖ భూములే

**బిక్కవోలు జనవరి30 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మహేంద్రవాడ గ్రామానికి చెందిన దేవాలయం భూములు సంబంధించి గత వైసిపి ప్రభుత్వం సర్వే జరిపే వరకు పూర్వం అన్యక్రాంతం జరిగి క్రయవిక్రయాలు జరిగాయి క్రమేపీ అవి దేవాదాయ శాఖ భూములని తెలియకుండా పోయింది అయితే గత వైకాపాలనలో భూ సర్వే పేరుతో సర్వే చేయడంతో ఇటువంటి భూములన్నీ బయటకు రావడం జరిగింది అవి అవి దేవాదాయ శాఖ భూములను తెలిసిన వెంటనే అధికారులు భూములు ఎవరైతే స్వాధీనంలో ఉన్నాయో వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది అనంతరం ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం రాగానే విచారణ చేపట్టవలసిందిగా ప్రభుత్వ అధికారులను ఆదేశించడంతో చాలామంది రైతులు ఈ భూములపై ఫిర్యాదు చేయడంతో గురువారం బిక్కవోలు మండలం బిక్కవోలు లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో వీటిపై సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా దేవాదాయ శాఖ



అధికారి కే నాగేశ్వరరావు దేవాదాయ శాఖ ల్యాండ్ ప్రొటెక్ట్ ప్రొటెక్షన్ సెల్ డిప్యూటీ తాసిల్దార్ ఎల్ శ్రీనివాస్ మరియు సర్వేయర్ ఎల్విసి మరియు అనపర్తి డిప్యూటీ తాసిల్దార్ అనపర్తి దేవాదాయ శాఖ ఎంఈఓ భాస్కర్ ఇన్స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు మాట్లాడుతూ 2017 లోనే జీవి జీ ఎస్ వి ప్రసాద్ ఆజాద్ కలాం జీవో పాస్ చేశారని ఇటువంటి అన్యక్రాంతమైన భూములను దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుంటుందని అందులో భాగంగా ఈరోజు ఫిర్యాదుదారులకు వివరించడం జరిగిందని వారు కూడా వారి ఫిర్యాదులను తెలియజేయగా దీనిపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం వీటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు అన్నారు.

## ఏపీలో వాట్సప్ గవర్నన్స్ ప్రపంచానికే
# రోల్ మోడల్ కానుంది

**వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన యువగళం నుంచే పుట్టింది**
**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు**
**ఈ సేవల ద్వారా ప్రజల కష్టాలు చాలా తీరుతాయి**
**వాట్సప్ గవర్నెన్స్ ని అంతా సద్వినియోగం చేసుకోవాలన్న దగ్గుపాటి**

**అనంతపురం :** ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏపీలో పరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో ఆయన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేక పోయారన్నారు. వినతులు, విజ్ఞప్తులు, కార్యాలయాల నుంచి ప్రదక్షిణలు తప్ప ప్రజలకు పని అయింది లేదన్నారు. ఇలాంటి ఎన్నో అంశాలు మంత్రి నారా లోకేష్ కు యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని ఆలోచించారన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చారన్నారు. ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతా యన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల్లో అన్ని కలిపి 161సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో తేనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని వాట్సప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు పొందవచ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



## ఏపీలో గవర్నన్స్...
# ప్రపంచానికే రోల్ మోడల్

**వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన నారా లోకేష్ మదిలో పుట్టిన వినూత్న ఆలోచన**
**సీఎం చంద్రబాబు గారికి, మంత్రి లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు**
**ఈ సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ**
**వాట్సప్ గవర్నెన్స్ ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపు**

**పుట్టపర్తి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో ఆయన సీఎం చంద్రబాబు నాయుడు గారికి , మంత్రి నారా లోకేష్ గారికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేక పోయారన్నారు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ గారికి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్లు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని.. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.



## మత్తు పదార్థాలు-గుడ్ టచ్ బ్యాడ్‌టచ్‌పై
# విద్యార్థులకు అవగాహన

**కొత్తచెరువు :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు పుట్టపర్తి డిఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తచెరువు మండల కేంద్రమైన కొత్తచెరువు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ,సిఐ ఇందిర పాల్గొని పలు అంశాలపై పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రధానంగా గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. అంతే కాకుండా పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు–అనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్ –100, రహదారి భద్రత, గుడ్ టచ్ %౦% బ్యాడ్ టచ్, సోషల్ మీడియా & సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చందా మల్లమ్మ నేత్రదానం...
# ఇద్దరు అంధులకు చూపు

**వేముల జనవరి 30 సూర్య న్యూస్** మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చందా మల్లమ్మ (85 సంవత్సరాలు) గురువారం మరణించడం తో ఆమె కుమారులు మల్లిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాగ మల్లారెడ్డి, కోడళ్ళు పార్వతి, నాగ రత్నమ్మ, లీలావతి, మనవల్లు మల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి,మనవరాళ్లు మహేశ్వరి, డాక్టర్ సుకన్య, మారుతీ, వెన్నెల లు నేత్రదానానికి అంగీకరిస్తూ మల్లమ్మ మనవరాలు,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య సమక్షంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో నేత్రదానం పై అవగాహన కలిగి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం 99665 09364 లేదా 70932 04537 లకు సంప్రదించి అంధరహిత సమాజం కోసం ప్రతి కుటుంబం నేత్రదాన పుణ్య కార్యాన్ని ఒక సంప్రదాయం గా అలవరచుకో వాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



## కార్యకర్త అంత్యక్రియలకు
# ఆర్థిక సాయం

**పెద్దవడుగూరు జనవరి 30 సూర్య న్యూస్** మండలంలోని చిన్నవడుగూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో తెలుగుదేశం కార్యకర్త ఓబులేసు గురువారం ఉదయం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి ఓబులేసు ఇంటి దగ్గరికి వెళ్లి మృతదేహానికి నివాళి అర్పించడం జరిగింది. తదనంతరం అంత్యక్రియల ఖర్చులకోసం పదివేల రూపాయలను మృతుడి కుటుంబీకులకు అందజేయడం జరిగింది. అనంతరం వారితో మాట్లాడుతూ మీకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, ఇటువంటి సమయంలో ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పరామర్శించిన వారిలో ఉన్నారు.




### జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**పెద్దవడుగూరు జనవరి 30 సూర్య న్యూస్** భారతావనికి స్వాతంత్రం సాధించడంలో ముఖ్యపాత్ర పోషించిన మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పెద్దవడుగూరులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గురువారం ఘన నివాళి అర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా అప్పట్లో గాంధీజీ పెద్దవడుగూరులో సందర్శించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. బ్రిటిష్ వారి చెర నుండి భారతావనికి స్వాతంత్రం ప్రసాదించ దానికి మహాత్మా గాంధీ చేసిన క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం, ఉద్యమాల ద్వారా స్వేచ్ఛ భారతావని ని సాధించుకోవడం జరిగిందని, అలాంటి మహనీయుని వర్ధంతి సందర్భంగా ఈరోజు ఘన నివాళి అర్పించడం జరుగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సూర్యనారాయణరెడ్డి, ఈశ్వరప్ప, సుధాకర, నాగేంద్ర, శ్రీనివాసరెడ్డి, వీరాంజనేయులు, జానకిరామ్ రెడ్డి, శివలింగప్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




### ఆవుల వారి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అశ్వాపురం జనవరి 30 సూర్య న్యూస్** భద్రాద్రి కొత్తగూడెం అశ్వాపురం మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆవుల రవి,సునీత దంపతుల కుమార్తె సోనీ ప్రియా, సాయికుమార్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధువు వరులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య, గాదెకేశవరెడ్డి, బేతం రామకృష్ణ,భద్రారెడ్డి,తూము పెదరాగవులు, సామకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి పొంచి ఉన్న కసంద్రం
# ప్రధాన రహదారి

**అమడగూరు :** మండల పరిధిలోని స్థానిక కసంద్రం గ్రామం నుండి వయా కొత్తూరు వరకు ఒడిసి కదిరి ప్రధాన రహదారి వాహన రాకపోకలకు ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు లబోదిబోమంటున్నారు గతంలో కూడా ఎన్నో వాహనాలు అదుపుతప్పి ముళ్ళ చెట్లు ఎక్కువగా పొదలు కట్టడంతో రహదారి మూసుకు పోవడంతో ఒక వాహ నానికి మరొక వాహనం కనబడ క పోవడంతో ఢీ కొట్టి ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే కనుక ఇకనైన అధికారులు ఇప్పటికైనా వాహన రాకపోకలను గమనించి ప్రమాదాలు జరగకుండా వారి ప్రాణాలను కాపాడాలని మండలంలోకే ఇదే రహదారి పైన ప్రతి అధికారి వస్తూ పోతూ చూస్తుంటారని వెంటనే రహదారికి ఇరువైపుల పొదలను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని పై అధికారులను కోరారు

## గుంటూరులో జరిగే బిసి కుల గణన పై భారీ ర్యాలీ, ధర్నాను
# విజయవంతం చేద్దాం..

**బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్**

**కదిరి :** ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు, రాష్ట్ర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కుమార్ అధ్యక్షతన ఫిబ్రవరి, 9వ తారీకున గుంటూరు చుట్టూ బిసి కులాల జనగణన, సమగ్ర జనగణన జరగాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చే జరిగేటువంటి ర్యాలీని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్ కదిరి ఆర్ అండ్ బి గెస్ట్ లో కోరారు. బిసిల యాభై శాతం రిజర్వేషన్, విద్యా, ఉద్యోగ, ఆర్థిక సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు పొందాలంటే బిసి కుల గణన అవసరం అని ఎన్నో ఏళ్లుగా బిసి కులగనన, సమగ్ర జనగణ చెయ్యాలని పోరాటం చేస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని గుంటూరులో జరిగే కార్యక్రమం విజయవంతం చెయ్యాలని ఈ సందర్భంగా కోరారు..

# జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహణపై సమావేశం

**కాకినాడ బ్యూరో జనవరి 30 సూర్య న్యూస్** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై గురువారం కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు,రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం, పోలీస్, విద్యుత్, ఏపీఎస్ఆర్టీసీ, పోస్టల్ ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 05 నుంచి 19 వరకు ప్రయోగ పరీక్షలు, మార్చి 01 నుంచి 20 వరకు థీరీ పరీక్షలు జరగనున్నాయని ఈ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. కాకినాడ జిల్లాలో ప్రయోగ పరీక్షలకు 89, పబ్లిక్ పరీక్షల నిమిత్తం 56 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు అన్ని సక్రమంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఆర్వో సూచించారు. పరీక్షా సమయంలో నిరంతరాయముగా విద్యుత్ సరఫరా చేయవలసిందిగా విద్యుత్ శాఖను ఆదేశించారు.



ప్రశ్నాపత్రాల తరలింపులో తగిన ఏర్పాట్లు, మరియు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ సూచించారు. విద్యార్థుల సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఏపీ ఎస్ఆర్టీసీ పరీక్షా కేంద్రాలు దృష్టిలో ఉంచుకుని ఆయా రూట్లలో తగినన్ని బస్సులను కేటాయించాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణలో అవసరమైన ఇన్విజిలేటర్ల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జీజీకె.నూకరాజు, కాకినాడ జిల్లా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రత్యేక అధికారి కె.అప్పలరాజు, జిల్లా పోలీస్, విద్యా, పంచాయతీ, విద్యుత్, ఆర్టీసీ, పోస్టల్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.